ఆంధ్రసచిత్రవారపత్రిక

20-2-76
60 పైసలు



రెండు విధాల పొదుపు!

క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా
రిఫిల్ ప్యాక్*తో



మీకు **75** పైసలు
ఆదా చేస్తుంది



ఎక్కువ కప్పులు
మీకు ఇస్తుంది ప్రతిప్యాక్‌కు ఏ ఇతర ఆహార
పానీయములకన్నా



అవును! బోర్న్‌విటా ఇతర ఆహార
పానీయముల కన్నా ఎక్కువ పొదు
పైనది ప్రతికప్పుకు 2 చెంచాలు
(ఏ ఇతర ఆహార పానీయములలోవలె)
వేయండి మరియు మీరు కనుగొనగలరు
మీ బోర్న్‌విటా రిఫిల్ ప్యాక్ లేక డబ్బా
చాలా ఎక్కువ రోజుల వరకు వస్తుందని.
అది ఎక్కువ రుచిగా ఉంటుంది గూడా!
వాడి చూడండి మీకు మీరే గమనించండి

ముఖ్య విషయం
ఈ రిఫిల్ ప్యాక్ బోర్న్‌విటా యొక్క ఫ్యాక్టరీ
తాజాదనం పూర్తిగా నిలచునట్లు ప్రత్యేకంగా సీలు
చేయబడింది ఈ ప్యాక్‌ను తెరువగానే దయచేసి
పదార్థమును దాని తాజాదనము నిలుపుకొనుటకు
తక్షణమే ఒక బోర్న్‌విటా డబ్బాలోనికి పోసిపెట్టండి

* హెర్మెటికల్లీ సీల్డ్ కంటెయినర్ కార్టన్స్

క్యాడ్‌బరిస్
బోర్న్‌విటా

ప్రతి ప్యాక్‌కు అధికమైన కప్పులు,
ప్రతి కప్పులో అధికమైన రుచి!

శక్తి ఉత్సాహం మరియు రుచికోసం ఆదర్శమైన ఆహార పానీయం

ఉత్తరాలు

అట్టమీది బొమ్మ
-1-76 వారం పత్రిక యువకులకు
యంగా, యువతులకు అసహ్యంగావుంది
జడలు'' కథ చాలా ఇంటరెస్టింగ్‌గావుంది
ి కథ'' వింతగ వుంది. మాకు ఆనందాన్ని
ంది మంచి కథలు వేస్తున్న మీకు మా

ధన్యవాదములు
కుమార్, ఉమా, వెంకటేశ్, పార్వతమ్మ (చిత్రదుర్గ)

అందమైన ముఖచిత్రములు వేయుటంలో మీ (మా) పత్రికకు ఏ పత్రిక సరితూగదు కాని మీరు వేసిన తారల ముఖచిత్రములే వేయడం జరుగుతున్నది ఇది గమనించగోర్తాము.

ఎం జి కృష్ణారావు (అనకాపల్లి



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు ·

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

[1938–1972]

శుక్రవారం 20–2–'76

రాక్షసనామ సం మాఘ బ పంచమి

సంపుటము 69 సంచిక : 24

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సరచందా – రు. 33–80

ఆరుమాసాల చందా – రు. 16–90

విడి ప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–520003.


విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ ·

శివాజీగణేశన్

(ఫోటో · శ్రీ ఎస్ ఆర్. డి. మూర్తి)

లోకంపోకడ - ఊమెన్



ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

30-1-76 నాటి పత్రిక ముఖచిత్రం (సీవాక పూర్) చూడలేకపోయానంటేనమ్మండి ఈ ముఖచిత్ర పత్రికను ఇళ్లలో అక్క, చెల్లెళ్ల ముందు, తల్లి తండ్రుల ముందు చూడలేక సిగ్గుపడి ముఖం తిప్పుకునే నాలాంటి వారు చాలా మంది ఉంటారని నేను నిర్భయంగా చెప్పగలను

న్యాయపతి రమేష్‌బాబు, (బరంపురం)

* * *

30-1-76 ఆంధ్రపత్రిక చూసిఆశ్చర్య పోయాను కలర్ ప్రింటింగు చాల బాగుంది ఇకనుంచి ఈ తెలుగు హీరోలు, హీరోయిను లను కట్టి పెట్టి హిందీ తారల ఫోటోలను వేయండి పత్రికలో ఇంతకు ముందు వేసిన ఇంగ్ల తారలను కూడా వేయండి. (మధ్యపేజీల్లో) సీవాక పూర్ కవర్ పేజి చూచి ఆంగ్ల పత్రిక అనుకున్నాను చాల బాగుంది ఇకనుంచి హిందీ తారలను వేస్తారని ఆశిస్తున్నాను

ఎం ఫారూక్ (కర్నూలు)

* * *

సీవాక పూర్ ముఖచిత్రంతో వెలువడినపత్రిక చూశాక, ఆంధ్రుల అభిమాన ఆంధ్రవారపత్రిక ఇంతటి స్థితికి దిగజారి పోయిందా! అని అనిపించక మానదు ఇకనైన మన సంప్రదాయవిరుద్ధ మైన ముఖచిత్రాలను ప్రచురించరని ఆశిస్తున్నాము

ఎం బుచ్చిబాబు ఫ్రెండ్స్, (వెలగలేరు.)

* * *

30-1-76 సంచిక ముఖచిత్రం సెక్సీగా బాగున్నది. ఆకర్షణీయంగా నయనానందకరంగా వున్నది తెలుగు నటీ మణులు హలం, జయమాలిని, జ్యోతిలక్ష్మి, లత, మంజులల ముఖ చిత్రాలు కూడా సీవాక పూర్ పోజులో వేయ గోరుచున్నాను. యిట్టి పోజులకు తెలుగు నటీ మణులు లేనట్లు హిందీ నటీమణులవి వేయుట తెలుగు చిత్రరంగానికి కళంకం, అవమానం. కావున త్వరలో మన తెలుగు నటీమణుల సెక్సీముఖ చిత్రాలు వేయప్రార్థన

ఎస్ డి మూర్తి (మచిలీపట్నం)

* * *

మీ అనేక వేల పత్రికా పాఠకులలో ఒకరైన ఎం పద్మావతిదేవిని నమస్కరించి వ్రాయు చున్నాను. 30-1-76 మి పత్రిక ముఖ చిత్రం చూచిన నేను ఈ లెటర్ వ్రాయకుండా ఉండలేకపోయాను పవిత్ర భారత దేశంలో, స్త్రీని మాతృమూర్తిగా, ఎంతో పవిత్రంగాభావించే ఈ భారతదేశంలో అటువంటి వివరీతమైన,అసభ్యకర మైనరీతిలో స్త్రీని చిత్రించి పైగాఅదిఅందులో ముఖచిత్రముగా వేయటంలో మీరు స్త్రీ జాతినే కించపరిచినారు.

ఎం పద్మావతీదేవి (బళ్లారి)

* * *

30-1-76 తేదీ ముఖచిత్రం చాలా జుగుప్సాకరంగా ఉంది ఇది మి (మా) పత్రిక స్థాయిని ఏ మాత్రం పెంచదు

ఎస్ ఎస్. శాస్త్రి, బి కాం. (శ్రీకాకుళం)

కథలు

సీవాక పూర్ ముఖ చిత్రంతో వెలువడిన యీ వార పు (30-1-76) మా అభిమాన పత్రికలో ప్రచురితమైన నాలుగు కథలలో మహమ్మద్ షఫీజుద్దీన్‌గారి "విలువలు" కథ అత్యంతా కర్షణీయుకంగా ఉండటమేగాక, యీ వారపుపత్రికకే 'హైలైట్' ని తెచ్చి పెట్టింది

ఏ వి సత్యన్నారాయణ (తెనాలి)

హైదరాబాద్ నోట్ బుక్

రిక్షావాలాలకు అక్షయం

పేదలకు మేలు చేయడానికి సంకల్పించిన రాష్ట్రప్రభుత్వం రిక్షాలైసెన్సులను రద్దుచేయడంతో తన చిత్తశుద్ధిని నిరూపించుకొన్నది దీనితో రాష్ట్రంలో రిక్షాలపై కొందరి పెత్తనం పోయి, కొన్ని లక్షలమందికి మేలు కలుగుతుంది. ఏ చిన్న పొరపాటు జరిగినా, అధికారులు రిక్షావాలాల లైసెన్సులు లాక్కోవడం, ఇబ్బందిపెట్టడం వంటి దృశ్యాలు ఇక రాష్ట్రంలో కనిపించవు

రామానందతీర్థ ధ్యానమందిరం

బ్రిటిష్ పరిపాలనలో ఉన్న ప్రజలతోపాటే స్వదేశ సంస్థానాలలో ఉన్న ప్రజలూ స్వతంత్రులు కావాలని, ఒక భాష మాట్లాడేవారంతా ఒకే రాష్ట్ర పాలనలో ఉంటే ఎక్కువ అభివృద్ధికి అవకాశం ఉందని జీవితమంతా పోరాడిన స్వామీ రామానందతీర్థకు నగర ప్రజలు బేగంపేటలో స్మారక ధ్యానమందిరం నిర్మించడం ప్రశంసనీయం ఈ ధ్యానమందిరాన్ని జనవరి 22న ప్రారంభించిన మహారాష్ట్ర విధాన పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. పాగే "పేదవారికి తోడ్పడమే స్వామీ రామానంద్ గౌరవించే ఉత్తమ మార్గం" అనడం నిరంతరం మననం చేసుకోదగిన మాట. కేవలం భగవన్నామ స్మరణ చేయడం కన్నా, భగవంతుని గుణగణాల అలవరచుకోడం గొప్పదిగదా రామానందతీర్థ స్మారక సమితి నిర్వహించే కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా ఉండి, సమాజ సమస్యల పరిష్కారానికి దోహదం చేయాలని అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి వి నరసింహారావు సూచించారు రామానందతీర్థ పేరిట జాతీయ సమైక్య కేంద్రం, 50లక్షలతో స్థాపించదలచామని స్మారక సమితి కార్యదర్శి శ్రీ గోవిందదాస్ వివరించారు రామానంద్ ఎంతటి గౌరవానికయినా అర్హులే ఆ సమితి కార్యక్రమం అవిచ్ఛిన్నం అగుగాక!

నృత్యనాటక సమితి పోటీలు

జనవరి 16వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నృత్య నాటక సమితి నిర్వహించిన సంగీత నృత్యాల పోటీలలో ప్రథమ ద్వితీయులుగా గెలుపొందిన వారి ప్రదర్శనం జనవరి 25న రవీంద్రభారతిలో చూచినవారికి పోటీలు ఎంత కచ్చితంగా జరిగాయో, నిర్ణేతలు ఎంత నిష్పక్షపాతంగా వ్యవహరించారో స్పష్టమవుతుంది. ముఖ్యంగా సబ్ జూనియర్ సెక్షన్ బాలబాలికలు, జూనియర్ సెక్షన్ బాలబాలికలు అభినందనార్హులు విశేషంగా ఆరు సంవత్సరాల కుమారి ఐ పద్మ కూచిపూడి నృత్యంలో ప్రథమ బహుమతి పొందిన చిన్నారి ప్రేక్షకులకు మరుపురాదు. కూచిపూడిలో జూనియర్ సెక్షన్‌లో ప్రథములైన 11 ఏళ్ల వై ఎల్ ఎస కుమార్ (కొవ్వూరు) ఉత్తరోత్తర సత్యనారాయణశర్మను మించిపోతాడని నాకు భయంగా ఉంది విద్యాశాఖా మంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు బహుమతి ప్రదానోత్సవం నాడు ప్రసంగిస్తూ, సాంస్కృతిక కార్యకలాపాల సమన్వయ నిర్వహణలకు ప్రత్యేకమైన డైరెక్టరేట్ నెలకొల్పుతామని, వచ్చే ఉగాదినాడు అఖిలభారత తెలుగు దినోత్సవం జరుపుతామని అన్నారు ఈ పోటీలు నిర్వహించిన నృత్య నాటక సమితి అధ్యక్షులు శ్రీ వి. నారాయణరావు (ఐ ఎ ఎస్)ను, ఆయన సహచరులను మనసారా అభినందిస్తున్నాను

'కమెండో' వారపత్రిక ప్రారంభం

"విద్యాగంధం కలిగిన మధ్య తరగతి స్త్రీలను జొజ్జరగొట్టే కతల జర్నలిజంకూ, కేవలం ఫొటోప్రింటువంటి దినపత్రికల నిబద్ధత లేని జర్నలిజంకూ అందని వీరగంధం" అందించడం పరమ లక్ష్యంగా "కమెండో"ను వారపత్రికగా చేస్తున్నామన్నారు సంపాదకులు శ్రీ వినుకొండ నాగరాజు, అన్నపూర్ణా హోటలులో జనవరి 26న పత్రిక ప్రారంభోత్సవంలో. ఉత్సవానికి అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి మిత్రుడుగా వచ్చామన్నారు. ఆవిష్కరించిన పత్రికాసంపాదకులు శ్రీ నార్లగారు "ముఖ్య అతిథి ఒక పాఠకుడు (బి ఎన్. రెడ్డి, వాస్తు శాస్త్రజ్ఞుడు) అయినట్టు, సభా ప్రారంభకులు న్యూస్‌పేపరు ఏజెంటు(మాణిక్యం) శ్రీ కాటగడ్డ ప్రసాద్ వందన సమర్పణ చేశారు

ఉపశ్రుతి

రిపబ్లిక్‌దినోత్సవంనాడు, రవీంద్రభారతిలో రెండు గంటల సేపు "వింశతి సూత్రాలపై కవిత్వం" ఆత్రంగా వింటున్న నా పక్కనే ఆసీనులయి, నా అంత ఆత్రంగానే ఉన్న శ్రీ పెమ్మరాజు వేంకటరావుగారు ఒక ప్రశ్న వేశారు

"ఈ కవులంతా వింశతి సూత్రాలను ప్రశంసించారు, బాగానే ఉంది ఇవి మంచివి, అమలుపరుస్తున్నాము అని ప్రభుత్వమే చెబుతున్నది గదా. ప్రజల బాధ్యత ఏమిటి ఎలా సహకరించాలి అని ఒక్క కవి చెప్పడే?" నేను కవిని కాను కనుక వాళ్ల పక్షాన వకాల్తా పుచ్చుకోలేదు. మౌనంగా ఉండిపోయాను

—తిరుమల రామచంద్ర

ఫాలాక్షుని డైరీ

ప్లాస్టిక్ నాలుక

బొంబాయికి చెందిన డాక్టర్ ఎల్లెస్ డిసౌజా, డాక్టరు వో జె మార్టిన్స్ అనే ఇరువురూ కలసి కృత్రిమమైన నాలుకను ఒక విధమైన ప్లాస్టిక్‌లో తయారుచేశారట నాలుక కాన్సరు మూలంగా రోగులకు నాలుకలు తీసివేయడం జరుగుతోందని, ఆయా కృత్రిమ నాలుక వారికి ఒక వరం వంటిదని వారభిప్రాయపడ్డారట ఇంతవరకూ ఎనభయిమంది రోగులకు ఈ నాలుకలను అమర్చారట. ఈ ప్లాస్టిక్ నాలుక మామూలు నాలుక ఆకారమూ, రంగునూ పొంది ఉండడమే గాక, అదే విధంగా ఆహారం నమిలి మింగడంలోను, మాట్లాడడానికి చక్కగా ఉపయోగపడుతోందట. హేట్సాప్ టు ద సైన్స్!

పాపం పండింది !

హైదరాబాదులో మముజుమియా అనే ఓ మేధావి తాను సెంట్రల్ ఎక్సయిజు అధికారినని చెప్పుకుంటూ బంగారంగలు చేసేవారి వద్దక వెళ్ళి వారు రాసే రికార్డులు తప్పుడు రికార్డులని, అవి బయటకు లాగుతాననీ బెదిరించి వారి వద్ద తృణమో, పణమో యథాశక్తి రాబడుతూ వచ్చి వచ్చి చివరికి జనవరైదున పోలీసులకు చిక్కాడట

చిలిక చిలిక గాలివాన...

2వ తేదీన గుంటూరుకు చెందిన గురజాలలో పొలాలకు నీళ్లు మళ్లించుకొనే విషయం మీద రెండు వర్గాల వారికి అభిప్రాయ భేదాలు వచ్చి, అవి మాటా మాటా మీదుగా పెరిగి చేతులూ, చేతులూ కలిశాయట. ఓ వర్గంవారు తమ చేతులు ఖాళీగా లేకపోవడంవల్ల వాటిల్లో (చేతుల్లో) ఉన్న గొడ్డళ్ళ, కర్రలవెల్ల రామయ్య అనే వ్యక్తిని బాది చంపేశారట

సంజయ్‌గాంధీకి డిమాండ్

ఢిల్లీలో ఢిల్లీ నగరపాలక సంఘం తరపున స్వయంఉపాధి పథకం ప్రారంభోత్సవ సందర్భంలో సంజయ్‌గాంధీకి వేసిన పూలదండలన చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలరు నేలం పాట పెట్టేసరికి ఆ పాట లక్షా రెండు వేల వరకూ ఎగసి ఆగిందట ఇనక!! అనకేం ఉంటుంది, డబ్బిచ్చు దండలు కొనుక్కొని ఉండుండాలి.

బస్తాలో శవం

కడపప్రాంతంలో కుందూనదిలో తేలిపోతున్న ఓ గోనె సంచీని పట్టి విప్పదీసి చూస్తే అందులో ఓ శవం అయిదు ముక్కలున్నాయట. పోలీసులు విచారించగా పార్లపాడు గ్రామస్థుడైన చిన్న వోబిగాడు అనే హరిజన యువకునిదీ శవమని తేలిందట తరువాత పోలీసు ఇంకా విచారిస్తోంది మిగిలిన వివరాల కోసం.

స్కూళ్ళు వదిలేశారు. చిన్న చిన్న పిల్లలంతా బిలబిల్లాడుతూ బైటికి వచ్చేస్తున్నారు కొందరు రిక్షాల్లో, కొందరు ఆయాలవెంటా వెళ్ళిపోతున్నారు. కొందరికి కార్లు వచ్చి రెడీగా వున్నాయి.

'బాబూ' 'రాణి' తమ 'ఆయా' కోసం పలుక్కుంటున్నారు ప్రతిరోజూ స్కూలు వదలకముందే వచ్చి గేటుదగ్గర రెడీగావుండే సీత యివాళ యింకా రాలేదేం? అనుకుని రెండు నిమిషాలు చూశారు. బాబుకి యెనిమిదేళ్ళు రాణీకి ఆరేళ్ళు. పది నిమిషాలూ పావుగంటా యిలా టైము అయిపోతోంది. అందరూ వెళ్ళిపోతున్నారు. కానీ సీత జాడ లేదు రాణికి అసలే ఆకలిగా వుంది "అన్నాయ్! ఆకలి" అంటె నీరసంగా ముఖం వేలాడేసి "సీత రాలేదు. పోనీ మనిద్దరం రోడ్డు



దాటి యింటికి నడిచి వెళ్ళిపోదామా!'' అన్నాడు పుస్తకాల సంచీ భుజాన్నించి జారి పోతూంటే పైకి యెగదోసుకుంటూ

''అమ్మయ్యో'' రోడ్డునపోయే కార్లనీ స్కూటర్లనీ టాక్సీలనీ చూస్తూ అంది రాణి

''మరేం ఫర్లేదు చెల్లాయ్, నేను జాగ్రత్తగా చూస్తానుగా నా చెయ్యి పట్టుకుని రా నువ్వు'' బాబు ధైర్యంగా అని చెల్లెలి చెయ్యి పట్టుకుంటూంటే రాణి గాభరా పడి పోతూ ''వద్దురా అన్నాయ్! అమ్మ చంపేస్తుంది'' చెయ్యి లాక్కుంది

''యేం తన్నదు నే చెప్తాగా'' అని చెల్లెలి చెయ్యి గట్టిగా పట్టుకుని రద్దీగావున్న రోడ్డు దాటాలని ప్రయత్నిస్తున్నాడు బాబు ఆటోలూ, కార్లూ, రిక్షాలూ చీమలబారుల్లా పోతూనే వున్నాయి రోడ్డుమీద

''ఆ యిప్పుడు పోదాం'' బాబు రోడ్డు మీదకి వెళ్ళబోతూంటే మరోవైపునించి లారీ ఒకటి స్పీడుగా ముందు కొచ్చేస్తోంది 'అన్నయ్యా' గావుకేక పెట్టిన రాణినీ బాబునీ అమాంతం వెనక్కి లాగేసుకున్నసీత యెప్పుడు వచ్చిందో ఆ యిద్దరు పిల్లలూ చూడనేలేదు లారీ స్పీడుగా వెళ్ళిపోయింది

''అమ్మయ్యా'' సీతని చుట్టుకున్నట్లే దగ్గరికి ఒదిగిన యిద్దరూ యేకకంఠంతో అన్నారు

''బాబూ నేను వచ్చేవరకూ వుండకుండా రోడ్డు దాటేస్తున్నారా!'' క్షణంలో తప్పిపోయిన ప్రమాదం గురించే యింకా ఆలోచిస్తూ ఆ యిద్దరు పిల్లలనీ జాగ్రత్తగా రోడ్డుదాటించి అవతలికి తీసుకువెళ్ళి మెల్లిగా నడుస్తూవుంది సీత

''నే వద్దన్నా అన్నయ్యే చేశాడు'' రాణి పితూరీ చేస్తోంది కాని బాబు ''ఎందుకు యింత ఆలశ్యం అయిందీ'' అడిగాడు సీతని అసలు సీత అంటే తగని యిష్టం బాబుకి

''మా నాన్నకి జ్వరం బాబూ! డాక్టర్ దగ్గర మందుతెచ్చుకునే సరికి ఆలశ్యం అయిపోయింది'' అంది

''అలాగా! అదిసరేగానీ అమ్మ మేం రాలేదని గాభరాపడి పోతూంటూంది'' అని యింక స్కూల్లో జరిగిన సంగతులన్నీ గబగబా చెప్పేస్తూ నడుస్తున్నాడు తను చూసిన సినీమాల గురించీ తిన్న చాక్లెట్ల గురించి ఆడిన ఆటలగురించీ సీతకి చెప్పటం బాబుకి బాగా అలవాటు బాబుచెప్పేవన్ని ఓపిగ్గా వింటూ ముందుకి నడుస్తోంది సీత

''సీతా! యివాళ మాయింటికి కలకత్తా నించి మామయ్య వచ్చాడు. మరేమో చిన్నాన్న కూడా వచ్చాడు ఆయన యుద్ధంలో పని చేస్తున్నాడు నువు చూశావూ సీతా నేనూ పెద్ద అయింతర్వాత బాగా చదువుకుని యుద్ధంలోకి వెళ్ళిపోతా. యింకా చెప్పనా''

యింతలో బాబూ వాళ్ళనాన్నా అమ్మా వెతుక్కుంటూ పిల్లలురావటం ఆలస్యం అయిపోయిందని ఆదుర్దాపడిపోతూ యెదురు వస్తున్నారు. రాణి వాళ్లను చూస్తూనే ''అమ్మా'' అంటూ పరుగునవెళ్ళి తల్లిని వాటేసుకుని సీతరావటం ఆలస్యం కావటం అన్నాతనూ రోడ్డు దాటటానికి ప్రయత్నించటం లారీ స్పీడుగారావటం గబగబా చెప్పేసింది జానకమ్మ సీతవైపు కోపంగాచూసి ''టైముకి వెళ్ళకుండా యెక్కడికి వూరేగటానికి వెళ్ళావే!'' అంది'' సీత భయంగా చూస్తూనే అంది ''యివాళ మానాన్నకి.. జ్వరం.''

''వూ.. నీసోది వినే వోపిక లేదుగానీ యిప్పటికి చాలు రేపు మరొకర్ని మాట్లాడతాను ఫస్ట్కొచ్చి జీతం పట్టుకుపో'' కటువుగా అంది

''అమ్మా యీ ఒక్కసారికీ మన్నించండమ్మా''

''పదహారోసారి యిలా అడగటం''

సీతకళ్ళలో నీళ్ళు తిరగటంచూసి జానకి భర్త మెల్లగా అన్నాడు ''పాపం ఎందు కాలశ్యం అయిందో మరోసారి చూడు''

''చూడను నా పిల్లలు యెంతో విలువైన వాళ్ళు దీనికా విలువ తెలియటంలేదు. రాణీలావచ్చి రోజుకోసాకు చెప్తుంది. దీని సంగతి మీకేం తెల్సుగానీ పదండ''

విసవిసా నడుస్తోంది జానకి యిద్దరి పిల్లల చేతులనీ గట్టిగా పట్టుకుని

''అమ్మా... సీతని తీసేయవద్దమ్మా... చాలా మంచిదమ్మా''

బాబు సణుగుతూనే వున్నాడు.

''పాపం రేపు రమ్మని చెప్పవే'' భర్త యిలా అనేసరికి జానక్కి వళ్ళు మండిపోయి టక్కున నిల్చి ''మీకేం తెల్సు దాని జాణతనం. ఒకసారి తండ్రికి జ్వరం అంది. ఒకసారి 'చీరె'లేదు చాకలితేలేదు అంది అలా అన్నందుకు జాలిపడి ఓ చీరెకూడా యిచ్చాను. అసలు మీరొట్టి అమాయకులు. దీనికి యీ నీలుగు యెందుకో తెల్సునా? యస్సెల్సీపాసై పైపు పాసైనాను అనీ, వుద్యోగం దొరకక గతిలేక మనదగ్గర ఆయాగా వున్నా దాని టెక్కు పోవటంలేదు అసలు నిజం చెప్పాలంటే యీ చదువుకున్నదాన్ని పిల్లలని స్కూల్లో దింపేందుకు కుదుర్చుకోవటం నాది తప్పు చెంపలు వేసుకుంటున్నాను''

యింక మరోమాట మాట్లాడకుండా గబగబా వెళ్ళిపోతూన్న ఆవిడని అనుసరించక తప్పలేదు ఆయనకి సీత మౌనంగా అలాగే నిల్చుండిపోయింది చాలాసేపు సీత హైస్కూలు చదువు ముగిస్తూ యెన్నో కలలు కంది యేదైనా చిన్న వుద్యోగం చూసుకుని పక్షవాతంతో మూలపడిన తండ్రిని పోషించుకుంటూ నైట్ కాలేజీలో చేరాలనీ, డిగ్రీ తీసుకుని మరికాస్త పెద్ద వుద్యోగం సంపాదించుకుని జీవితంలో అలా అలా పైపైకి పోవాలని కానీ వుద్యోగ ప్రయత్నంలోనే యెన్నో అనుభవాలని యెదుర్కొంది

''యీ చదువు కూడు పెడుతుందా!'' అని దీర్ఘంగా ఆలోచిస్తూండేది అసలు డబ్బు సంపాదించటం యెలా! అని ఆలోచిస్తూండేది రెండు మూడు ట్యూషన్స్ కుదుర్చుకుంది యిద్దరు పిల్లల్ని స్కూలుకి తీసుకువెళ్ళటం తీసుకురావటం చేస్తూ తన నెలసరి రాబడి లెక్కించుకుంది యాభై రూపాయలు దాటలేదు యంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయింది.

''యిదేం ప్రపంచం నాన్నా'' అంది బాధగా ఒకసారి తండ్రితో రామయ్య 'నవ్వి' ''తల్లీ అధైర్యపడకు మనకి అర్ధాకలిలో బతికేందుకైనా ఆధారం వుంది కానీ అదీ లేని వాళ్ళు మనదేశంలో లక్షలకొద్దీ వున్నారమ్మా'' అన్నాడు

రమయ్య పక్షవాతం రాకముందు ఓ కంపెనీలో పనిచేసేవాడు తిండికీ బట్టకీ బొటాబొటీగా జీవితం సాగిస్తూనే కూతుర్ని హైస్కూలు చదువు పూర్తి చేయించాడు అనారోగ్య కారణంగా తన వుద్యోగం పోగొట్టుకుని కూతురికే భారం అయి కూర్చున్నానే అని బాధపడిపోతూ కుమిలిపోతున్నాడు

యిలాంటి పరిస్థితిలో తనకి యీ వచ్చే యిరవై రూపాయలూ పోవటంతో సీతకళ్ళ

చంద్రుడికో నూలుపోగు

నీటి కుండలే అయాయి. కానీయేం చేస్తుంది. ట్యూషన్‌కి టైము అవటంతో మెల్లగా వెనక్కి తిరిగింది.

* * *

సరళ భర్తకి పెద్ద పుద్యోగమే. పెద్ద బంగళా కారూ నౌకర్లూ వగైరా చాలా అట్టహాసంగా వుంటుంది యిల్లు. సరళ పిల్లలకి సీత ట్యూషన్ చెప్తోంది. శ్రీమంతురాలే అయినా సరళలో అహంభావం కానీ నిర్లక్ష్యంగానీ కన్పించవు. సీత అంటే జాలి పడుతూ వుంటుంది. సీత కష్టసుఖాలు అడిగి తెల్సుకుంటూవుంటుంది. సరళ పిల్లలు లతా వనజా కవలపిల్లలు. తెలివిగలవాళ్ళే కానీ అల్లరి చేయటంలోవున్న హుషారు చదువులో కన్పించదు. వాళ్ళకి నోట్సు రాసుకోవటం బద్ధకం.

సరళ యెంత మంచిదైనా తన పిల్లలిద్దరూ క్లాస్‌లో ఫస్ట్‌వస్తేగానీ ఆవిడకి తృప్తి వుండదు. అందుకే అంటుంది. "సీతా పిల్లలచేత చదివించటం పరీక్షల్లో ఫస్ట్ మార్కులు తెప్పించటం అంతా నీదే పూచీ" అని.

సీత 'లత'కీ 'వనజ'కీ నోట్స్ రాస్తోంది తల వంచుకుని. వాళ్ళిద్దరూ పుస్తకాలు పడేసి వెళ్ళినవాళ్ళు యెంతసేపటికీ అంతులేరు. యెవరో చుట్టాలు వచ్చినట్లున్నారు. బిగ్గరగా మాటలు విన్పిస్తూన్నాయి. పిల్లలిద్దరూ అందంగా డ్రెస్ చేసుకుని పరుగున వచ్చి.

"టీచర్ మా అంకుల్ సినీమా ప్రోగ్రాం వేశారు. యివాళకి సెలవివ్వాలి" అనేశారు యేకకంఠంతో.

"పరీక్షలు దగ్గర కొస్తూంటే యిలా చదువు వాయిదాలేస్తే యెలా!" కోపాన్ని మింగుతూ అంది. నోట్స్ రాస్తూనే.

"టీచర్ మీరు యిలా అంటారనే మా అంకుల్‌ని అడగమన్నాం. అదిగో వచ్చారు" వనజ అంది మెల్లిగా కొత్త గౌనుకి పున్న లేసుని చేత్తో తడిమి చూసుకుంటూ.—

సీత కంగారుగా తలెత్తి చూసింది. సరళ తమ్ముడు ఫుల్ సూటులో ముస్తాబై వచ్చాడు అక్కడికి. సీత పమిట భుజం నిండా కప్పుకుంటూ లేచి నిల్చుంది.

"అరెరె...కూర్చోండి టీచర్. చూడండి వీళ్ళిద్దరికీ పరీక్షలు దగ్గర అవుతూన్నాయి

కదూ! అయినా యివ్వాళ్టికి సినిమాకి వది లేయండి రేపు అయిదింటికే నిద్రలేపి వాళ్ళ చేత చదివించే పూచీ నాదీ సరేనంటారా''

అందంగా హుందాగా నిల్చుని వినయంగా అడిగే అతన్ని ఒక్క క్షణం తలెత్తి చూసింది సీత అతని కళ్ళు గమత్తుగా వున్నాయి విశాలమైన నుదురు మీదికి మెత్తగా జారుతున్న క్రాపు మరీ అందంగా కనిపిస్తోంది సరళ పోలికలు స్పష్టంగా కన్పిస్తూంటే అతనికి జవాబు చెప్పటం మర్చిపోయి ''పీస్సు ఖరీదయిన మనుషులు అయినా నెమ్మదిగా కన్పిస్తున్నారే! మనిషి మంచివాడు కావటానికి డబ్బుతో సంబంధం లేదా! పేదవాళ్లంతా మంచివాళ్ళు అన్నట్టూ, బాగ్యవంతులందరూ చెడ్డవాళ్ళు అన్నట్టూ కథల్లో రాస్తారు కదూ! అసలు ఏది నిజం అయివుంటుంది!''

''టీచర్! మాకు శలవియ్యలేదు'' హరీన్ యిలా అనటంలో సీత ఆలోచనలు ఆగి పోయాయి పులిక్కిపడినట్టు అయి తనని తను సంబాళింకుంటూ

''నేను శలవు యివ్వటం యేమిటి! డబ్బు తీసుకుని చదువు చెప్పేదాన్ని'' అంది

''అహ అలా అనకండి టీచరమ్మ అంటే టీచరమ్మే'' హరీన్ మాటకి అడ్డు వస్తూ వనజ

''మా టీచర్ మంచివారు'' లంది

సీత తెప్పరిల్లి, ''వెళ్ళిరండమ్మా'' అంది హరీన్ 'నమస్కారం' అనేసరికి సీత యాంత్రికంగా చేతులు జోడించింది హరీన్ చేతులు పట్టుకుని యిద్దరు పిల్లలూ లాక్కుపోయారు వెళ్ళిపోతున్న అతన్ని అలాచూస్తూ నిలబడింది సీత

వాకిట్లో కారు డోర్ వేసిన శబ్దం అయింది మరో నిమిషంలో అది వెళ్ళిపోయిన శబ్దమూ అయింది సీతకి పరమానందంగా వుంది అంత అందమైన చదువుకున్న భాగ్యవంతుడైన యువకుడైన హరీన్ మర్యాదగా మాట్లాడినందుకు మనస్సులో యేదో తృప్తిగా వుంది తర్వాత చాలాసేపు కూర్చుని నోట్సు కంప్లీటుచేసి ఓ చిన్న కాగితం మీద లతా వనజా యే యే పాఠాలు చదవాలో రాసిపెట్టి దాన్ని వాళ్లకి యిమ్మని చెప్పి మెల్లగా యింటి ముఖం పట్టింది

మరో రెండు ట్యూషన్లు యేవైనా దొరికితే బావుండు అనివుంది. తనకి తెల్సిన వాళ్లకందరికీ చెప్పింది యెవరన్నా కావాలంటే చెప్తాను అని కానీ యిప్పటివరకూ కుదరలేదు

యిల్లుచేరిన సీత పొగతో మండని కట్టెల పొయ్యిని వూదుతూ అవస్త పడుతూన్న తండ్రిని చూసి బాధపడిపోతూ ''నాన్నా నే వచ్చాను లే'' అంది కళ్ళు నలుపుకుంటూ పొయ్యిదగ్గరికి వస్తూ

'అమ్మయ్య' అనుకుని చిరిగిన తువ్వాలుతో కళ్ళుతుడుచుకుంటూ యివతలకి వచ్చాడు రామయ్య

సీత అలవాటుగా పనిచేసుకుంటూనే

''నాన్నా మనుషుల్లో యిన్ని వ్యత్యాసాలెందుకు వుంచాడు భగవంతుడు కొందర్ని భాగ్యవంతులుగా? కొందర్ని బీదవాళ్ళుగ యెందుకు వేశాడు?'' అంది

''యిదంతా భగవంతుడెందుకు చేశాడమ్మా, మనుషులు సృష్టించినవే యివన్నీ అన్నట్టు అసలు విషయం మర్చిపోయ్యా నాకో చిన్న వుద్యోగం దొరికిందమ్మా''

''నిజంగా! ఏం వుద్యోగం''

''దేవుడిగుడి శుభ్రం చెయ్యటం . యింకా ''

''జీతం యెంతిస్తారు''

''యెంతిచ్చినా వాలు యిరవై యిస్తానన్నారు ఆ దేవుడి దగ్గిర యే పనైనా చేస్తూ ఒతగ్గలను చూడమ్మా నువ్వు దేవుడు లేడు అంటావు కానీ నాకు వున్నాడనే నమ్మకం''

సీత పైకి తండ్రితో దేవుడులేడు అని వాదిస్తోంది. కానీ లోలోపల వున్నాడేమో అని అనుకుంటుంది. ఒకవైపు తనకి రెండు ట్యూషన్లు పోయాయని తల్లడిల్లిపోయింది కానీ యిలా మరో దారి దొరికింది. చాల పొదుపుగా బ్రతకాలి. బైటకి వెళ్ళాలంటే ఒక్కటే చీర మరో చీర కొనుక్కోవాలి కానీ యెలా. కనీసం యిరవై రూపాయలన్నా కావాలి .

ఆలోచిస్తూ వుండిపోయింది.


* * *

సీత సరళగారి యింటికి వస్తూనే వుంది, హరీన్ అప్పుడప్పుడూ కన్పిస్తూనే వున్నాడు. సీతని చూడగానే చిరునవ్వుతో

'నమస్కారం టీచర్' అంటాడు.

''మీకు టీచర్నికాను'' అంది ఒకసారి కోపంగా.

''గౌరవనీయులు అని అర్థం'' హరీన్ యిలా అంటే యింకేం చెప్పలేక వూరుకునేది సరళ ఒకసారిఅంది ''మా తమ్ముడికి లక్షరూపాయల ఆస్తివుంది. హాయిగా అమెరికా వెళ్ళరా అంటాను. అక్కడ డబ్బు యింకా పదిరెట్లు సంపాదించుకోవచ్చు, సంపాదించిన డబ్బుతో లభించే సుఖాలని యెన్నింటినో పొందవచ్చుఅని వాడూ ఆలోచిస్తున్నాడు అమెరికా వెళ్ళి వచ్చిన తర్వాత పెళ్ళి చేసుకో వటమా! లేక పెళ్ళి చేసుకునే హాయిగా వెళ్ళిపోవటమా అని '' సీత ఆమె చెప్పేదంతా మౌనంగా వింటూ వుంది.



"అసలు వాడికి యే ఆడపిల్లా నచ్చందే! యెంద రెందరో అందమైన చదువుకున్న ఆడపిల్లలు, డబ్బున్న పిల్లలు వచ్చారు "వుహూం నచ్చలేదు" అంటాడు అసలు వీడికి పెళ్ళాం యింకా పుట్టివుందో పుట్టాలో" అంటూ నవ్వేసింది ఆవిడ.

వుద్యోగ ప్రయత్నంలో తిరిగి తిరిగి అలిసి ఋ యింటికి వెళ్ళిపోతూన్న సీత, ప్రక్కన రున వచ్చిన కారువైపు తీక్షణంగా ాసింది ఆగిన కారులో డ్రైవింగ్ ములో కూర్చున్నాడు హరీన్.

"నమస్కారం టీచర్! రండి మీ యింటి గ్గర డ్రాప్ట్ చేస్తాను" అన్నాడు

"థాంక్స్ మీలాంటివారూ మీ కారూ గల్గిన విశాలమైన వీధులు కావు మావి"

"ఓహో! సరే వస్తాను" అంతే! కారు ెళ్ళిపోయింది సీత మనస్సు భగ్గున మండి ల్లె అయింది తన చిరిగిన చీరె వైపు ూసుకుంది. తనతో మాట్లాడుతూ కూడా ఈచిరుగునే చూస్తున్నది గ్రహించింది ందుకే యింత కోపం వచ్చింది. ఆ చిరు బని వేళ్ళతో గుంజింది చిరుగు మరీ పెద్ద ్దైంది. సీతలోని ఆవేశం యిప్పుడు చప్పగా చల్లారిపోయింది యిప్పుడు నష్టపడింది యెవరు? నీళ్ళునిండిన కళ్ళని తుడుచుకుంటూ ఛీ ఛీ యేమిటిది! యెప్పుడూ యెరుగని బలహీనత తనని తనే మందలించుకుంటూ యిల్లు చేరింది

*　　*　　*

'లత'కీ 'వనజ'కీ చదువుచెప్పి యింటికి వెళ్ళిపోతూంటే వనజ ఓ పాకెట్టుతోబాటు చిన్న చీటీ కూడా అందించి "టీచర్ అంకుల్ మీకిమ్మన్నారు" అంది సీత ముఖం నల్లగా మాడిపోయింది అయినా చీటీ విప్పి చదువుకుంది "టీచర్ నమస్కారం మీరేం అనుకోకుండా యీ చీరెలు స్వీకరించండి. హరీన్"

యింతే రాసివుంది. సీత క్షణం ఆలోచించింది ఆ వాక్యాల్లో అసభ్యత లేకున్నా అవమానం అభిమానంతో వేగిపోయింది వెంటనే తనూ రాసింది

"హరీన్ గారూ

నమస్కారం.

మాలాంటి పేదవాళ్ళమీద మీకున్న దయకి ధన్యవాదాలు కానీ మీ దయతో మమ్మల్ని 'యాచకులని' చేయకండి. కష్టించి బతికే మేం మిగుల్చుకున్నది అపురూపమైన ఆత్మ

చంద్రుడికో నూలుపోగు

గౌరవం ఒక్కటే! అదె మాకు ప్రాణం.

నమస్కారం
సీత"

"యీ చీటీ, ఆ పాకెట్టూ మీ అంకుల్ కి యివ్వు వనజా" అని చెప్పి యింటికివస్తూ తృప్తిగా నిట్టూర్చింది

రామయ్య దేవాలయంలో పూజారి చెప్పిన పనులన్నీ చేస్తూనే వున్నాడు తమ కోర్కెలు తీర్చిన అమ్మవారికి పట్టుచీరెలూ కానుకలూ అర్పించే భక్తజనాన్ని కన్నార్పకుండా చూస్తూనే వున్నాడు. వయస్సులోవున్న తన కూతురు వళ్ళు దాచుకోను ఒక్క చీరె లేదు కానీ యీ దేవతకి యెన్ని చీరెలు

యాభైయేళ్ళ జీవితంలో యెన్నో కష్టసుఖాలు అనుభవించి నేర్చుకున్న శాంతం యివాళ రామయ్యలో మచ్చుకి కూడా కన్పించటంలేదు కారణం యేమంటే సీత రాత్రి చీరె వుతికి పెరట్లో ఆరేసుకుని లంగామీద ఓ పాత దుప్పటి ఓణీలా వేసుకుని నిద్రపోయింది కానీ తెల్లవారి లేచిచూస్తే చీరె లేదు. కానీ ప్రక్క వాటాలో కాపురంవున్న నారయ్య తాగి సంగీతాలు పాడుతూ 'సీతమ్మ చీరె గోవిందో హరి' అంటూ బజనచేస్తూ ప్పట్లుగా డాన్సు చేస్తున్నాడు

రామయ్యకి విషయం అర్థమైపోయింది మూలనున్న మొండికత్తి పట్టుకుని ఆవేశంగా కాలు యీడ్చుకుంటూ వెళ్ళాడు. నారయ్యమీద కలియబడ్డాడు

సీతా, చుట్టు పక్కలున్న వాళ్ళూ అడ్డం వచ్చినా పిచ్చిబలంతో పొడిచి పారేశాడు సీత తండ్రిని అమాంతం పట్టుకుని తనింట్లోకి లాక్కువచ్చింది.

బట్టతలల పోటీ

జపాన్‌లో 69 ఏళ్ల హికో సాబురో కవామెటో అన్న ఆయన 'జపాన్'లో అతి చక్కని బట్టతల 'వ్యక్తి'గా ఎన్నికయ్యాట్ట బట్టతల పోటీలో ఈయనతోపాటు మరో 15 మంది పాల్గొన్నారట ఈ బట్టతలకి కొల మానం ఏమంటే బట్టతల వైశాల్యం, అది ఎంత చక్కగా నిగ నిగలాడుతూ మెరుస్తూ వుంది అనీట!

అయితే నారయ్యకి కావల్సినవాళ్ళు పోలీస్ రిపోర్టిచ్చి వచ్చారు అంతే రామయ్య జైలుకి వెళ్ళాడు

శోకదేవతలావున్న సీతని ఇరుగూ పొరుగూ వూరడించ లేక పోతున్నారు రెండు రోజులు భారంగా జరిగి పోయాయి సరళ నౌకరుచేత కబురంపింది. యెందుకు రావటం లేదు అని. నౌకర్లువెళ్ళి జరిగింది అంతా చెప్పాడు సరళకి

ఆసమయానికి అక్కడే వున్న హరీన్ అంతా విన్నాడు నౌకరు ద్వారా ఇంటివివరాలు కనుక్కుని కారు తీసుకుని బయలు దేరాడు కానీ తన కారు లోపలికిపోయే అవకాశంలేక రోడ్డుమీద వదిలి, లోపలికివస్తూ 'రామయ్య యిల్లు యెక్కడ' అంటూంటే అందరూ విరగబడి చూశారు అతన్ని

హరీన్ అదేం పట్టించుకోలేదు సీనా రేకు తలుపు టిక్ టిక్ శబ్దం చేశాడురెండుసార్లు.

"ఎవరు?" సీతగొంతువిని హరీన్ తలుపు తోసుకుని ఓ అడుగు ముందుకు వేశాడు

సీత హరీన్‌ని చూస్తూనే నిర్ఘాంత పోయింది

"మీరా! యిక్కడికి వచ్చారా! యెలా వచ్చారు?" ఒక్కో మాటా పెదవిదాటి బైటికి వచ్చాయి అస్పష్టంగా హరీన్ కళ్ళు ఆ చిన్న గదినీ అందులోవున్న సామానులనీ లంగా కట్టుకుని కప్పుకునే కంబళీ పైటగా వేసుకున్న ఆ అమ్మాయినీ చూస్తూ అలానే వుండిపోయాడు

"టీచర్ నమస్కారం" లన్నాడు యెలాగో అలా సీత ప్రతినమస్కారం చెయ్యలేక పోయింది దుఃఖం కట్టలు తెంచుకువచ్చింది. హరీన్ అత్యంత ఆత్మీయుడిలా అన్పించాడు ఆ క్షణంలో అంతేకాదు అతనిలో సరళా, వనజా, లతా అందరూ కన్పిస్తున్నారు సీత వెక్కి వెక్కి యేడుస్తూనే వుంది హరీన్‌కి సీతని యెలా వోదార్చాలో తెలియలేదు.

*　　*　　*

'లేమి' అనేదానికి అర్థం అనుభవ పూర్వకంగా తెలియదు కాని చదివి,చూసీ కొంత తెల్సుకున్నాడు అయితే యిక్కడ యీ 'సీత' స్థితి చూస్తూవుంటే అతని తల గిర్రున తిరిగిపోయింది

అసలు మనదేశ పరిస్థితి యేమిటి! యీ సమాజంలో ఎవరెవరు యెలా జీవిస్తున్నారు! మనిషికి కనీస అవసరం అయిన తిండికీ బట్టకీకూడా యింత కరువుగావుందా!

యింకా యింకా యెన్నెన్నో ప్రశ్నలు అతన్ని నిలదీస్తున్నాయి.

కానీ సీత పరిస్థితి వేరుగావుంది. తన బాధని వెళ్ళబోసుకుంటూవుంది.

"నేనసలుయీకాస్త చదువూచదవకుంటే బాగుండేది. హాయిగా నాలుగు యిళ్ళలో అంట్లు తోముకునైనా బ్రతికేదాన్ని. యీ చదువు నాకు అటు వుద్యోగాన్ని యివ్వలేక పోయింది. యిటు కూలిపనీ చేతకాకుండా చేసింది. సమాజంలో హైక్లాసు వాళ్ళూ హాయిగా బ్రతుకుతున్నారు. యిటు కూలీనాలీ చేసుకుని బ్రతికేవాళ్ళూ కొంతవరకూ ఫర్వాలేదేమో! కానీ మాలాంటివాళ్ళు యిటూ అటూకాక త్రిశంకు స్వర్గంలో వ్రేలాడుతూన్నారు."

సీత వెక్కిళ్ళమధ్య యింకా యేదేదో అంటోంది. హరీన్ వింటున్నాడు. కానీ యిరుగూ పొరుగూవాళ్ళు తొంగి చూస్తున్నారు. యేదేదో అనుకుంటూన్నారు అది చూసిన సీతకి యేడుపు ఆగిపోయింది. కళ్ళు గట్టిగా తుడుచుకుంది.

"యింతకీ మీరెందుకు వచ్చినట్లు?"



కాస్త చికాకుగా అంది.

"... ... ..."

"చెప్పండి... ?" రెట్టించింది. సీత.

హరీన్ యిప్పటికి చూశాడు. తమరిద్దరినీ చాలామంది వింతజంతువులని చూసినట్లు చూస్తూన్నారని.

"చెప్పండి" సీత పెద్దగా అరిచింది.

"రాకూడదని తెలియక...వచ్చాను టీచరో, నమస్కారం" అంటూ గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు.

సీత కూలబడిపోయి ముఖం రెండు చేతులతోనూ కప్పేసుకుంది.

* * *

రెండునెలలు గడిచాయి అతిభారంగా.

'పోస్ట్' అన్న కేకకి ఆశ్చర్యపడి బైటకి వచ్చి పోస్టుమాన్ అందించిన యింటర్వ్యూ

కార్డు అందుకుని "యిదెలావచ్చిందినాకు ." అనుకుంది యీసారైనా వుద్యోగం వస్తుందా! వస్తే యెంత బాగుండు! ఆశా నిరాశల మధ్య వూగుతూనే సీత ఆ కంపెనీకి వెళ్ళింది కొత్తగా పెట్టిన కంపెనీ అది. చాలామంది అమ్మాయిలు వచ్చివున్నారు అక్కడ.

"లాభంలేదు నాకు రాదు" నీరసపడి పోతోంది మనస్సు. ప్రక్కనున్న అమ్మాయిలు

చంద్రుడికో నూలుపోగు

చెప్పుకుంటూన్నారు. అమ్మాయిలకే యెక్కువ అవకాశాలు వున్నాయట అని

తనపేరు విన్పించగానే వణికే కాళ్ళతో సెకండ్‌హాండ్ బట్టలమ్మేవాడిదగ్గర కొన్న వెలిసిపోయిన వాయిలు చీరె పైటకొంగు నిండా కప్పుకుని లోపలికి అడుగుపెట్టింది సీత ఎదురుగా కుర్చీలో కూర్చున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోతూ .

"సర్ మీరు ."

"నమస్కారం టీచర్! కూర్చోండి" అన్నాడు హరీన్

"అలా పిలవద్దు"

"అలవాటు అంతే"

"మీరు . యిక్కడ " ఆశ్చర్యం నుంచి తేరుకున్న మనస్సు ఆనందంలో స్పందిస్తోంది

"ఈ కుర్చీలో ఎందుకు కూర్చున్నానూ అంటారా మా పెద్దలు సంపాదించి యిచ్చిన ఆస్తిని యెలా సద్వినియోగం చెయ్యాలో తెల్పింది అసలు డబ్బు అంటూ వుంటే యేం చేయవచ్చునో కూడా తెల్పింది "

"అంటే?" అయోమయంగా చూసిందిసీత.

"యీ కంపెనీ యెందుకు పెట్టానో తెల్సునా! మీలాంటి సీతమ్మలకి కనీస అవుసరాలైన 'తిండీ, బట్టా' కి కొదువ లేకుండా 'చంద్రుడికో నూలుపోగు' అన్నట్టు కొందరి కైనా సాయపడదాం అని యీ ఫ్యాక్టరీ మీ లాంటి సీతమ్మలకే అంకితం దీని అభివృద్ధి మీ కృషిమీద ఆధారపడ వుంది కృషికి ఫలితం కూడా మీ అందరిదే నేను మీ అందరిలోను ఒకడిని" ఆవేశంగా చెప్తున్నా హరీన్ గొంతులో ఏదో తృప్తి విన్పిస్తోంది.

"సర్"

"మీకు ఆర్డర్స్ యింటికే వస్తాయి చివరిగా ఒక్కమాట నా యీ కృషికికారణ భూతులు మీరు "

"హరీన్ బాబూ" సీతకళ్ళు సంతోషంగా మెరిశాయి. అది చూసిన హరీన్

"చాలు యిది చాలు టీచర్" తృప్తిగా అన్నాడు

"హరీన్ బాబూ 'స్త్రీ'ని యింతగా గౌరవించే మీకు నమస్కారం" నమస్కరిస్తుంటే, హరీన్ వారిస్తూ "మీలాంటి సీతమ్మలూ ఝాన్సీలూ, దుర్గాబాయిలూ, సరోజినీలూ వున్నంతవరకూ హరీన్‌లు వుంటూనే వుంటారేమో!"

సీతకళ్ళు ఆనందంలో వర్షిస్తున్నాయి కొత్త ఫ్యాక్టరీ యిప్పుడు చిన్నదే లయినా ముందు ముందు దినదినాభివృద్ధి చెందుతూ తనలాంటి యెందరికో జీవనాధారం అవుతూ స్పష్టంగా కళ్లలో మెదులుతోంది సీత ఆనందంతో పొంగిపోతోంది, భవిష్యత్తుని వూహించుకుంటూ.

వాతావరణాన్ని మార్చాలని కుముదమాట్లాడటం మొదలుపెట్టింది

"జ్యోత్స్న నువ్వొక మూడు నెలలుంటావంటే ఎంతో సంతోషంగా ఉంది మళ్ళీ మనం పాత రోజులు జ్ఞాపకం చేసుకుంటూ కొన్నాళ్ళుండచ్చు హాయిగా"

"నన్ను డబాయించిన పెద్దమనిషీ, పాత రోజులు జ్ఞాపకం చేసుకుంటూనా, కొత్త న్యూస్‌లు చెప్పుకుంటూనా" చాలా ఏళ్ల తరవాత జ్యోత్స్న హాయిగా నవ్వుతోంది

మిగిలిన వాళ్లిద్దరికీ ఏదో అనుమానం వచ్చింది ఇద్దరి మొహాలు మార్చి మార్చి చూస్తూ "ఏమిటీ మిత్రద్రోహం – మాకు తెలియని గూడుపుఠాణీ" అన్నారు

"ఎవరి సంగతులు వాళ్ళే చెప్తే బావుంటుంది చెప్పమ్మా"

"నేనేం చెప్పనన్నానా, పూర్తిగా సెటిలయాక చెప్పవచ్చని ఊరుకున్నాను నీలాగా నేనేం దాచుకోవడంలేదు" జ్యోత్స్నని డబాయించింది కుముద.

"ఇంట్రడక్షన్ చాలు కుముదా కమాన్ ఎవరా రాజకుమారుడు? ఏమాకథ? ఇన్నాళ్ళ

సీరియల్

వెన్నెల కన్నెలు

డి. విద్యేశ్వరి


(గత సంచిక తరువాయి).

మాకు తెలియకుండా దాచుకున్నావా" శశి ముందు అడిగింది

"అసలు నువ్వెప్పుడూ నీ పెళ్లి ప్రయత్నాలు జరుగుతున్నట్టే చెప్పలేదే" చంద్ర అనుమానం

"ప్రయత్నం జరగకుండా ఎలా వుంటుంది. ప్రయత్నించింది ప్రతిదీ జరగదు కదా. ఇప్పుడు కూడా కుదురుతుందని ఎవరూ అనుకోలేదు అదలా వచ్చేసింది"

"ఇంతకీ వివరాలు చెప్పు లేకపోతే నిన్ను కూడా ఒక్కొక్క ప్రశ్నే వెయ్యాలా?"



"అక్కర్లేదు ఆయిన ఎం సుబ్బారావు. ఎమ్. ఎస్‌సి బొంబాయిలో కెమిస్టుగా పనిచేస్తున్నారు అత్తగారు, ఆవిడ తోటి కోడలు, ఇద్దరు ఆడపడుచులు, ఒక మరిది, ఇదీ కుటుంబం. ఆడపడుచులలో ఒకమ్మాయి బి. ఏ. పాసయింది. ఇంకొక అమ్మాయి బి. ఏ. చదువుతోంది మరిది టెంపరరీగా ఉద్యోగం చేస్తున్నాడుట వాళ్ల స్వంత ఊరు ఏలూరు దగ్గర పల్లెటూరు అక్కడ ఒక యిల్లు తప్ప ఆస్తి ఏమీ లేదు పెద్దాడపడుచుకు నేను వెళ్లి పెళ్లి చెయ్యాలి

"అంటే ఆ పెళ్లికి కట్నం నువ్వు ఇవ్వాలా?"

"అలాగే అనుకోవాలి పదివేలు అడిగారట ఇప్పటిదాకా నన్ను చేసుకుంటానని ఎవరూ అనలేదు నేను రిసెర్చిలో చేరాక మా నాన్నగారికి నా పెళ్లికి తొందర ఎక్కువైంది ఇప్పుడు నాకు చేసేస్తే కాస్త కాలు, చెయ్యి కూడదీసుకునేటప్పటికి నాలుగైదేళ్లు పడుతుంది అప్పటికి మా చెల్లెలు లైన్లోకి వస్తుంది"

"కుముదా! కట్నాలు లేకుండా పెళ్లిళ్ళు కావా? మనం ఇంత చదువుకున్నా మన వాళ్లకు ఈ ఖర్చు తప్పదా?" శశి అడగదల్చుకున్న ప్రశ్న చంద్ర అడిగింది

"తీగ కదిలిస్తే డొంకంతా కదులుతుంది. 'మీరెంత కట్నం ఇచ్చారు? మీ అమ్మాయికి నగలేం పెట్టారు' అన్న అమ్మలక్కలకి 'మేమేం ఇవ్వలేదు వాళ్లేం పెట్టలేదు వాళ్లకి కావలసినవి వాళ్లే చూసుకుంటారు' అని తల్లిదండ్రులు ధైర్యంగా చెప్పగలిగితే సగం గొడవ తగ్గుతుంది అర్థంలేని లాంఛనాలు, వేడుకలు, అక్కర్లేని ఆడంబరాలక పోకుండా ఉంటే మిగిలిన గొడవ ఉండదు అబ్బాయికి కట్నం వద్దంటే 'ఏలోపముందో' అని ఆలోచించే తల్లిదండ్రులు ఉంటారు. మా అమ్మాయికి కట్నం ఇవ్వం, పెళ్లి కాక పోయినా ఫరవాలేదు కావాలనుకుంటే తనే ఎవర్నో నచ్చినవాణ్ణి చేసుకుంటుంది అని ధైర్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులు అనుకోగలరా? వాళ్ళు అలా అనుకోవాలంటే సంఘంలో ఒంటరిగా బతకడానికి ఆడపిల్లలకి ధైర్యం, ఆధారం. నైతికబలం ఉండాలి. అవి ఎంతమందికి ఉంటాయి?" జ్యోత్స్న లెక్చరు విన్న శశి

"అయితే నువ్వు కట్నం అవసర


గోద్రెజ్ మంచి
క్రొత్త, బట్టల సబ్బు
Godrej® WASHING SOAP
అయినా తక్కువ వెల ఇప్పుడు 62 పైసలే*
* పన్నులు అదనం

వెన్నెల కన్నెలు

జరిగినకథ 2: ఎం.ఎ. చదువుతున్న కుముద, శశికళ, జ్యోత్స్న, చంద్రకాంతలు ప్రాణ స్నేహితులు. జ్యోత్స్న పెళ్ళికి వచ్చిన మిగిలిన ముగ్గురూ కోపిష్టిలావున్న పెళ్లి కొడుకుని చూసి, భయస్తురాలైన జ్యోత్స్న అతనితో ఎలా సమాధానపడుతుందా అని మథనపడ్డారు. చంద్ర కుముదతో పాటే రిసెర్చి చేస్తూ లెక్చరరుగా చేరగా శశి ప్రైమరీ స్కూల్లో చేరుతుంది. ఇద్దరు పిల్లల తల్లయినా జ్యోత్స్న కాపురం సరిగా లేదని గ్రహిస్తారు స్నేహితులు ముగ్గురూ.

అంటావా? నీ కొడుక్కి పుచ్చుకునేటట్టు న్నావే'' అంది.

నేను సమర్థిస్తున్నానని చెప్పను. కట్నం పోవాలంటే అదొక్కటే కాదు, ఇంకా ఎన్నో అనవసరపు ఖర్చులు తగ్గించి, పెళ్లిళ్లు ఎవరో అంటారని కాకుండా, తాహతునిబట్టి చేసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదు. పెళ్లికి ఎంతమందికి భోజనం పెట్టారు? అందరికీ బట్టలు పెట్టారా? ఇలాంటి ప్రశ్నలు లేకపోతే బావుంటుంది. చక్కగా ఒక చిన్న పార్టీతో పెళ్లి పూర్తయితే ఎంత హైరాణ తప్పుతుంది. ''వాళ్లిచ్చిన కట్నం మాకేం మిగిలింది? పిల్ల నగలకి, పెళ్లిఖర్చులకే చాలలేదు'' అనే మాటలు వినబడవు. అయినా ఇప్పుడీ చర్చలేమిటి? నన్ను చంపారుగదా మా అయిన్ని పెళ్లిచూపు లప్పుడు చూడలేదని, ఎలా ఉన్నారో చెప్ప లేదనీ? కుముదని అడగరేం?''

''నీలాగా కుముద బతిమాలించుకోదు. చక్కగా చెప్తుంది'' చంద్ర హామీ ఇచ్చింది.

''ఏమిటా గ్యారంటీ?''

''ఏమిటంటే నువ్వు చాలా ప్రాక్టికల్. ఉన్నదున్నట్టు చెప్తావు. అసలింతకీ ఎప్పుడు చూశావు? ఎలా ఉంటారు? పెళ్లిచూపు లప్పుడు నీకేం అన్పించింది?''

''నువ్వు లా చదివి ఉండవలసింది. కోర్టులో క్రాస్ ఎగ్జామినేషన్ చేసినట్టు ప్రశ్నలూ నువ్వూనూ.''

''కబుర్లుచెప్పి దాటించకు, చెప్పు చెప్పు'' జ్యోత్స్న హెచ్చరించింది.

''వాళ్లువచ్చి రెండు నెలలయిందేమో — పెళ్లిచూపులప్పుడు నాకేం అన్పించలేదు. మొదటిసారైతే భయంవేస్తుంది. నేను నలుగుర్ని చూశాను. అలవాటుపడ్డాను.''

''మాకెప్పుడూ చెప్పలేదే'' శశి సందేహం వెలిబుచ్చింది.

''ఏమని? ఏంచెప్తాను. మనం ఎప్పుడైనా మన పెళ్లిళ్ల గురించి సీరియస్‌గా మాట్లాడు కున్నామా?''

''సరే తరవాత''

''ఇంక తరవాతేముంది. వాళ్లు అవునన్నాక నాన్నగారు మాట్లాడారు. పదివేల దాకా మావాళ్లు ఎలాగా ఇవ్వాలనుకున్నారట. వాళ్లు అదే అడగటంతో ఇంక బేరాలు లేకుండా స్థిరపడింది. వచ్చేనెల తొమ్మిదికి ముహూర్తం నిశ్చయిస్తారేమో!''

''మరి నీ రిసర్చి'' ఇప్పటికి తట్టింది చంద్రకి.

''రాయడం మొదలుపెట్టానని, ఇంకో సంవత్సరం పట్టవచ్చునని, స్కాలర్‌షిప్ హోల్డరుననీ నాన్నగారు చెప్పారు. అది పూర్తిచేసుకోవచ్చునని, అభ్యంతరం ఏమీ లేదని అన్నారట. ఇంక మా గైడుకి నెమ్మదిగాచెప్పి వస్తూ, పోతూఉంటానని, హెడ్‌క్వార్టర్సు మారలేదని, ఒప్పించుకుంటే ఆ పని పూర్తవుతుంది. వాళ్లు ఒప్పుకున్నా రనగానే ముందు నాకదే భయం వేసింది. ఇంతదూరం వచ్చి ఇప్పుడేమౌతుందా అని''

''వాళ్లు మంచివాళ్లలాగానే ఉన్నారు. ఇది పూర్తిచేసేసి బొంబాయిలోనే మంచి ఉద్యోగం చూసుకో.''

''బావుంది. ఆలులేదు, చూలులేదు అన్నట్టు. ముందా కొత్త చోట్లో నేను సెటిలయి, నా చదువు పూర్తిచేసి అప్పుడు కదా ఉద్యోగం'' చంద్రకి సమాధానం చెప్పింది కుముద.


''నే నెప్పుడూ అనుకునేదాన్ని. నేను ఇక్కడికి రావడమే యజ్ఞం చేసినంత ప్రయత్నం. మీ పెళ్లిళ్లయితే ఎలాగా నేను రాకుండానే అయిపోతాయా అని. నా అనారోగ్యం ఒకందుకు మంచిదే అయింది. మీరు కూడా నేను వచ్చినప్పుడే పెళ్లి ముహూర్తం పెట్టుకోండర్రా. లేకపోతే

(32 వ పేజీ చూడండి)

ఎన్నో హెయిర్ డైలు, జుట్టును పైపైనే డై చేస్తాయి కనుక, త్వరగా వెలిసిపోతాయి... కానీ

ట్రూ-టోన్

మాత్రమే, ప్రతి వెంట్రుకలోకీ చొచ్చుకొనిపోయి, జుట్టును శాశ్వతంగా డై చేయడమే కాక...జుట్టుకు సహజమైన ఆ రూపాన్ని యిస్తుంది.



ట్రూ-టోన్...దానిలోని ప్రత్యేకమైన సూత్రీకరణ వలన, వెంట్రుకలోని క్యూటికల్‌లను ఛేదించి కార్టెక్స్‌లోకంటా చొచ్చుకొని పోతుంది. ఫలితంగా, ఈ డైను జుట్టు త్వరగా గ్రహించుకుంటుంది... మరోమాటలో చెప్పాలంటే ఈ డై, జుట్టు యొక్క రూపాన్ని శాశ్వతంగా సహజంగా ఉండేలా తీర్చిదిద్దుతుంది. ట్రూ-టోన్, జుట్టుకు సంబంధించిన రసాయన శాస్త్రం బాగా తెలిసిన హెలిన్ కర్టిస్ వారు సృష్టించినది.

క్యూటికిల్
కార్టెక్స్
మెడుల్లా
ఇతర డైలు — పైపైనే డై చేస్తాయి. ఫలితంగా త్వరగా వెలిసిపోతాయి.
ట్రూ-టోన్ కార్టెక్స్‌ను చేరుతుంది. జుట్టులో అతి ముఖ్యమైన పొర.
వెంట్రుకలోని భాగాలు



లిక్విడ్

వీటిలో దేన్నయినా ఎన్నుకోండి: ట్రూ-టోన్ లిక్విడ్ హెయిర్ డై మరియు బొట్లుగా కారని ట్రూ-టోన్ జెల్.

ఈ రెండు మీ జుట్టును మృదువుగా, నిగనిగలాడేలా కావలసిన తీరులో లొంగేలా తీర్చిదిద్దగలిగే హెయిర్ కండిషనర్‌తో కూడినవి.



జెల్

మీ జుట్టును మొదటి సారిగా డై చేద్దామనుకుంటున్నారా?
ఉచితంగా లభ్యమయే ఒక చిన్న పుస్తకం,
"హెయిర్ డైయింగ్ ఎక్స్‌ప్లెయిన్డ్", కోసం
ఈ చిరునామాకు వ్రాయండి:
జె.కె. హెలిన్ కర్టిస్ లిమిటెడ్, జె.కె. బిల్డింగ్, బొంబాయి-400 038

నలుపు మరియు గోధుమ రంగులలో లభ్యమవుతుంది. మగవారి కోసం ప్రత్యేకమైన ప్యాక్.

everest/269/JKH-tl.

మీకు కావలసిన వివరములకోసం : ప్యారీ & కంపెనీ లిమిటెడ్, మద్రాసు, కోయంబత్తూరు, మధురై, తిరుచ్చి, సికింద్రాబాదు

సీరియల్

మనసుగదిలో మలుపులు

జీడిగుంట రామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

"శ్రీపతీ! చదవాల్సింది నేలమీదనూ— రాతి శాసనాల్లోనూ కాలేజీ డిగ్రీల్లోనూ లేదు! అలాగే అనుభవించవలసింది ప్రతి అందమైన అమ్మాయిలోనూ ఉందనుకోవటం — నీ కున్నట్టే అందరికీ ఉండదు! 'జాన్సన్'కి ఆ లక్షణం ఉందంటే — స్నేహితుడిగా, నువ్ గర్వంగా చెప్పుకోవాల్సిందే" — హేళనగా అంటూంటే — శ్రీపతి కళ్లు పశ్చాత్తాపపు చూపుల్ని కురిపించాయి

"సూర్యం! అయామ్ సారీ!" — తల వంచుకున్నాడు శ్రీపతి!

"సారీలు చెప్పవలసింది నాకు కాదు! నీ గత జీవితానికి నువ్వే సారీ చెప్పుకోవాలి! నీ తప్పులన్నీ రాధ ముందు ఒప్పుకోవాలి!"

రాధ మెలకువ వచ్చినట్టు — కదలింది

శ్రీపతి — 'రాధా' అంటూ మంచంవైపు నడిచాడు

అతని మాటల్లో ఇప్పుడు తడబాట్లు లేవు అతని నడకలో ఇప్పుడు తప్పటడుగులు లేవు! రాధ దగ్గిరకు వెళ్లి—మంచం పట్టెమీద కూర్చుని— ఆమె ముంగురులు సవరించి— నుదుటిమీద ముద్దు పెట్టుకున్నాడు శ్రీపతి!!

14

సూర్యాన్ని చూడగానే, ఘూర్కా శాల్యూట్ చేసి, తలుపుతీసి, యామిని గదిలో కూర్చోబెట్టాడు సూర్యం యామినికోసం అటూ యిటూ చూశాడు గదంతా సర్దివుంది తెరచివున్న 'సూట్ కేసు'లో గుడ్డలు 'నీట్'గా అమర్చబడి వున్నాయి ఓ మూల పాత ఇంగ్లీషు పత్రికల దొంతర! బెడ్ మీద ఇస్త్రీ మడతల్లో వున్న బట్టలు!

అదంతా చూసిన సూర్యానికి పరిస్థితి అర్థం కాక అనుమానంవచ్చి 'కాలింగ్‌బెల్' నొక్కబోయాడు అప్పటికే అక్కడకు వచ్చిన 'బేరర్' 'ట్రే'లో బ్రెడ్‌టోస్టూ, ఆమ్లెట్టూ, కాఫీ కెటిల్ — తీసుకొచ్చి టేబిల్‌మీద పెట్టాడు

అతన్ని అడిగాడు సూర్యం

"మేమ్‌సాబ్ కహాఁగయీ?"

"ఉప్పర్‌గయీ"

టిఫిను ఏమీ తీసుకోకుండా — కాఫీ త్రాగేసి — అక్కడున్న పేపరు చూస్తూండగా యామినీ వచ్చింది సూర్యానికి విష్ చేసింది అతని కెదురుగా మరో సోఫాలో కూర్చుని, 'కెటిల్'లోని కాఫీ కప్పులో పోసుకుంది

"ఏదైనా 'క్యాంప్' వెడుతున్నారా?" ఆమె కాఫీ తాగుతూంటే సూర్యం అడిగాడు

పేలవంగా నవ్వింది యామిని

"క్యాంప్!? జీవితమనే ఈ 'కాంప్'కి వచ్చిన తరువాత మళ్లీ ఏ 'క్యాంప్'కో వెళ్లటం కుదురుతుందా?"

"ఐ మీన్, ఏదైనా వూరెడుతున్నారా?"

"అవును!"

"నాకు చెప్పకుండానే?"

"నేను చెప్పేది వినటానికీ — నాకు 'ఫేర్‌వెల్' యివ్వటానికేకదా మీరు వచ్చింది?" మళ్లీ సూట్ కేసులో బట్టలు సర్దుతూ అంది యామిని!

"అదేవిటి ఆలా అంటారు? నేను మామూలుగా అటు వెడుతూ — పలకరించిపోదామని యిలా వచ్చాను"

"మీ అడ్రస్ నాకు సరిగ్గా తెలియదు ఫోన్లో చెప్పాలనిపించినా నెంబర్ తెలీదు! నా ప్రయాణాన్ని గురించి మీకొక్కరికే నేను నిజంగా చెప్పాలనుకున్నాను ఆ ఏకాగ్రతే మిమ్మల్ని యిక్కడకు రప్పించింది"

సూర్యం నవ్వుతూ అన్నాడు — "ఏ ఊరు వెడుతున్నారు? మళ్లీ ఎప్పుడొస్తారు?"

"ఇంకా ఎక్కడికి వెళ్లేదీ నిర్ణయించుకోలేదు ఎప్పుడొస్తానో యెలా చెప్పగలను?"

సూర్యం యామిని దగ్గరగా వెళ్లాడు పరుపు మీద వున్న ఇస్త్రీ మడతలమధ్య వున్న 'ఫోటో ఫ్రేమ్'ని — చటుక్కున తీసేసి — సూట్‌కేసులో పెట్టింది

"యామినీ! నువ్ వెళ్లటంలేదు! నువ్వెళ్లొద్దు!"

"ఏం యింకావున్న మీ మరదళ్ల కాపురాలు బాగుచేయటానికి నా చేయూత కావాలా?"

"యామినీ!"

"సూర్యంగారూ! ఖంగారుపడకండి!" నవ్వుతూ అంది

"మిమ్మల్ని శ్రీపతినుంచి దూరం చేశాననే కదూ — బాధపడుతున్నారు! కానీ మీరు రాధని చూసివున్నట్టయితే అంత బాధపడేవారు కాదు! మా మావయ్య వేదన చూసినట్టయితే యిలా మాట్లాడగలిగేవాళ్లు కాదు"

సూర్యం మాటలు విన్న యామిని ముఖకవళికలు మారిపోయాయి

"సూర్యంగారూ! మీరు నాగురించి చాలా అపోహపడ్డారు! శ్రీపతి నాకేమీ కాదు! శ్రీపతికి నేనూ అంతే! కాకపోతే డబ్బూ — ఈ 'హోటల్ సర్కిల్స్'లో పరపతి ఆయనకి వున్నాయి నన్ను ఈ 'హోటల్'కు పరిచయం చేసిన శ్రీపతి అంటే నాకు కేవలం అభిమానంతప్ప మరేం లేదు! నా అవసరానికి చాలాసార్లు డబ్బు యిచ్చినందుకు అతనంటే గౌరవంకూడా వుంది! ఆ అభిమానాన్నీ — గౌరవాన్నీ — చిలువలు పలువలుగా ఊహించుకుని — నన్ను ప్రేమించాడు ఛీ! కాదు శ్రీపతికి ప్రేమంటే ఏమిటో తెలియదు నన్ను కావాలనుకున్నాడు అది అతనికి సుదూరమని తెలీదు! మొన్ననే తెలియచెప్పాను" అన్నది యామిని

"మొన్న శ్రీపతి యిక్కడకు వచ్చాడా?"

"అవును! యెప్పుడూ యెలా వస్తాడో మొన్నకూడా అలానే తప్పత్రాగి వచ్చాడు నా డాన్సు చూసేవారికి నావట్ల వున్న అభిప్రాయమే శ్రీపతికి కూడా వున్నదన్న విషయం తెలిసినప్పుడు — నేను నిలువెల్లా వణికిపోయాను సూర్యంగారూ—శ్రీపతి నన్నో వేశ్యగా జమకట్టినా బాధపడను కానీ, అది తనే స్వయంగా నిరూపించాలని వస్తే చెంప చెళ్లు మనిపించాను"

"మంచిపని చేశారు!"

"గూర్కాతో గెంటించానుకూడా!"

"దట్స్ గుడ్!"

యామిని అక్కడనుంచి లేచింది గంభీరంగా అంది —

జరిగిన కథ 8. తన చిన్ననాడే తమతో సంబంధం తెంపుకున్న మేనమావ వెంకట్రామయ్య ఇంటికి వెళ్తాడు సూర్యం వెంకట్రామయ్య భార్య వర్ధనమ్మ కూతురు రాధ తన తల్లి బ్రతికుండగానే తన పెళ్లాంగా ముద్ర వేయించుకున్న రాధ ఎలా వుంటుందో తెలీకపోయినా ప్రాణప్రదంగా ప్రేమిస్తాడు సూర్యం రాధని తనకిచ్చి పెళ్లి చేయటం వెంకట్రామయ్య కిష్టంలేదని తెలిసిన సూర్యం ఆ వూరి నుంచి వచ్చేస్తాడు కమతగాడైన తనను ఆదిశేషయ్య అల్లుడిగా చేసుకోవటం, భార్య శాంత మరణం, వెంకట్రామయ్య ప్రవర్తన, తనను ఆదుకున్న రాజారాంగారు అందరూ గుర్తుకొస్తారు శేషగిరికి రాధను సూర్యానికిమ్మని అడగవచ్చిన శేషగిరిని అవమానిస్తాడు వెంకట్రామయ్య పరిస్థితులతో రాజీపడి ఉద్యోగంలో చేరాలనుకున్న సూర్యం రాజారాంగారి దగ్గరకు హైదరాబాద్ వెళ్తాడు రాధకు ఎండోమెంట్స్‌లో పని చేస్తున్న శ్రీపతితో వివాహమైందని తెలిసి బాధ పడ్తాడు సూర్యం రాజారాంగారి కూతురు సుగుణకు కుంటితనం రాజారాంగారి సాయంతో వుద్యోగం సంపాదించుకున్న సూర్యం సుగుణపట్ల శ్రద్ధ చూపుతాడు శ్రీపతి దుర్వ్యసనాలతో తన ఆస్తిని తగలెయ్యడమే కాక రాధను రాచిరంపాన పెడుతున్నాడని వాపోయిన వెంకట్రామయ్యకి తాను శ్రీపతిని మార్చి రాధ కాపురం సరిచేస్తానని చెప్పి ఓదారుస్తాడు సూర్యం కాబరే డాన్సర్ యామినిని బలవంతం చేయబోయి పరాభవం పాలయిన శ్రీపతి, తన మిత్రుడి పాశవిక వాంఛకు గురవుతున్న రాధను

"నా జీవితంలో యిప్పటివరకూ ప్రశాంతంగానే వుంది అఫ్‌కోర్స్ తప్పత్రాగినవాళ్ళు, నేను 'డ్యాన్స్' చేసేటప్పుడు కూసే బూతుల్ని — పసిపిల్లలు అమాయకంగా మాట్లాడే కూతలుగా జమ కడతాను తప్ప వాళ్లదికాదు! త్రాగుడుది! కానీ నాకింక తప్పటడుగులు తప్పేట్టులేదు ఆరోజున శ్రీపతి — 'నా అంతు చూస్తానని' హుంకరిస్తూ వెళ్లాడు తనకున్న రౌడీమూకతో తంటాలుపడి — నన్ను యెప్పుడైనా — ఏదైనా చేయించగలడు! ఒక్కసారి అలా జరిగితే, నా వంటిమీద చేయి వేయటానికి మరింకెవరూ జంకరు! ఒకసారి కాలు జారిం తర్వాత — మళ్లీ మళ్లీ పడ్డప్పుడు మొదటిది గుర్తుకొచ్చి — సర్దుకుని లేవటం అలవాటైపోతుంది! యిహ నా జీవితమే చీకటయిపోతుంది సూర్యంగారూ!" అంటూంటే యామిని గొంతు గాద్గదికమైంది

"శ్రీపతిలాంటి వ్యక్తికే మీరింత భయపడుతున్నారా? రోజా వచ్చే చీకటికే యింత బెంబేలు పడిపోతారని నేను వూహించలేకపోయాను" ఆమెను ఓదారుస్తున్నట్లుగా అన్నాడు సూర్యం

"చీకటి! రోజా వచ్చే చీకటి! కానీ నా బ్రతుకులో కటికచీకటి యెప్పుడో చోటుచేసుకుంది" కళ్ళు తుడుచుకుని మళ్లీ అంది — "నాదారిన నన్ను పోనీయండి"

"ఎక్కడికి వెడతారూ?" అడిగాడు సూర్యం

"నిజంగా ఆలోచిస్తే — యెక్కడికీ వెళ్లలేను! కుళ్ళు ఏదైనా ఒకటే! పళ్ళు రాలగొట్టుకోవటానికి ఏ రాయైనా ఒకటే! బ్రతుకుతెరువుకి బోలెడన్ని సదుపాయాలు! మళ్లీ బొంబాయే వెడదామనుకుంటున్నాను"

"అసలక్కడకు మొదట యెలా వెళ్లారు?"

"అదంతా ఓ పెద్ద పీడకల! నిజ జీవితంలోని పీడకలలు మర్చిపోవటానికో — స్వర్గంలాంటి తీయని కలలు కనటానికో — ఈ వృత్తిలోకి అడుగుపెట్టాను ఇక్కడకు వచ్చేవాళ్ల కోసం, కాళ్ళు నొప్పెట్టేలా ఆడి—వెన్నలాంటి నా కన్నెమనసును — నా జీవిత రధానికి ఇరుసుగా చిత్రిక పట్టుకున్నాను! గడచింది తలచుకుంటే — ఆత్మీయుల చితికి నిప్పంటిస్తున్నట్లుగా అనిపించి అనుక్షణం ఏడుస్తున్నాను" యామినిలో దుఃఖం కట్టలు త్రెంచుకుంటోంది

సూర్యం యామినిని ఓదారుస్తూ అడిగాడు —

"అసలేం జరిగింది **యామినీ**? నిజంగా నేను నీకో ఆత్మీయుడ ననే భావం కలిగితే — నీ కష్టం నాకు చెప్పుకోవాలి!"

యామిని నిర్లిప్తంగా నిట్టూర్చింది

"ఆత్మీయులు! అనుకుంటామేకానీ — అంతా భ్రమ! అవసరాలకూ, అనవసరాలకూ, ఆత్మీయులను మారుస్తూంటాం అంతెందుకూ? మనమేదైనా పొరపాటు చేస్తూంటే — తెలిసి మనల్ని మనమే సమర్ధించుకోవటంలేదూ?" అడిగింది

"నేనుమాత్రం అలా ఆలోచించను **యామినీ**— నాతో నీకున్న కొద్ది పరిచయం, నా పట్ల నీకు ఓ అభిప్రాయాన్ని ఇవ్వలేకపోతోంది!.. సరే!



నిన్ను నేనింక బలవంత పెట్టదల్చుకోలేదు'' — ఒక నిశ్చయానికి వచ్చినట్టుగా అన్నాడు సూర్యం

"బలవంతం చేయటానికి ఇందులో బ్రహ్మ రహస్యం ఏమీలేదు సూర్యంగారూ! కాకపోతే పాత బలిపీఠం మీద అప్పుడు మా అమ్మ, ప్రస్తుతం నేనూ!''

"అంటే ?''

"అమ్మ అతన్ని ప్రేమించింది! నాన్న ప్రేమించకపోయినా — పిల్లలు పుట్టటానికి నిజంగా ప్రేమించాల్సిన అవసరం లేదుగా? అందుకే అంతటి దౌర్భాగ్యపు జన్మనీ నాకే ఇచ్చింది నేను కళ్ళు తెరచి నాన్నలోకి చూసేసరికి, నాన్న అమ్మకు అసలు నిజం చెప్పాడు! నాన్నకు అదివరకే పెళ్ళయింది! అమ్మ ఎండుటాకులా వణికిపోయింది! నన్ను బ్రతికించుకోవటాన్కి — పాపం, అమ్మ, నాన్నచేత ఎన్ని ప్రమాణాలు చేయించుకుందో? తన కన్నీళ్లతో నాన్న పాదాలు ఎన్నిసార్లు కడిగిందో? కాదనలేక, అమ్మనూ నన్నూ ఇక్కడకు తెచ్చివుంచారు! ఆ తర్వాత అప్పుడప్పుడు ఆయన వస్తూండేవారు నాకు బాగా ఊహ వచ్చింతర్వాత — నాన్న గురించి అడిగితే 'ఆయనకు వ్యాపారం' — అని చెప్పింది! ఓసారి నాన్న వచ్చినపుడు "నాకు తమ్ముడు పుడతాడని, నేను చెప్పినప్పుడు, పాపం — నాన్నకీ వ్యాపారంలో లాభం కన్పించక, మళ్లీ మాకు కన్పించటం మానేశాడు! నా కళ్ళలో పడకుండా — అమ్మ కళ్లనీళ్ళు పెట్టుకోవటం — ఛాలాసార్లు నేనూ గమనించాను!'' క్షణంసేపు చెప్పటం మాని సూర్యం వైపు చూసింది యామిని

'ఆగిపోయారేం? చెప్పండి' — అన్నట్లున్నాయి అతని చూపులు మళ్లీ చెప్పటం ప్రారంభించింది

"అప్పటికే నేను చదువుకుంటున్నాను అయినా బడిలోని చదువుకంటే — బ్రతుకుతెరువు కోసం అమ్మ చెప్పిన చదువు నా కెంతో బలాన్నిచ్చింది తమ్ముడు కూడా ఎదిగొస్తున్నాడు తన బ్రతుకును బండలు చేసినా — ఎదుగుతున్న పిల్లలకయినా ఇంత రక్షణ కల్పించమని అమ్మ పదే పదే కబుర్లు పెట్టింది నాన్నకి! కానీ నాన్న డబ్బు మనిషి! అందుకే తను తప్పించుకుని తిరుగుతూ మా తిప్పలు మమ్మల్ని పడమన్నాడు తమ్ముడి కళ్లల్లోని ఆనందాన్ని చూసుకుంటూ — భవిష్యత్తు గురించి కలలు కనటం మానేసి, బ్రతుకుతెరువు కోసమే నేను పాటు పడవలసి వచ్చింది నేను నాటకాలు వేసిన రంగు కిరాయితోనే, మా ముగ్గురు పొట్టల్నీ నడిపించవలసి వచ్చింది

" నాకున్న అందం, అవయవ సౌష్ఠవం నన్ను, మరింత సంపాదించటానికి పురికొల్పాయి అమ్మకి చెబుదామా వద్దా అనుకుంటూనే, అలా 'కేబరా డాన్సర్'ని అయిపోయాను అయిపోయిన తర్వాత చెప్పటానికి భయపడ్డాను రిహార్సల్‌కు వెడుతున్నాననో — నాటకం వుందనో — మరెక్కడో నృత్యం చేస్తున్నాననో — అమ్మను మభ్యపెట్టాను

" ఆ చిత్రహింసతో నేను సతమతమవుతూ — ఓ రోజు రాత్రి హోటల్నించి ఇంటికి తిరిగివచ్చాను అరటిచెట్టులాంటి అమ్మ — అంత లోతు రక్తపు మడుగులో ఉండటం చూసి నాకు మాట రాలేదు

మనుగడలో మలుపులు

అక్కడే స్పృహ తప్పి పడివున్న తమ్ముడి పరిస్థితీ అదే! కానీ పాపం వాడి కా పరిస్థితి స్థిరపడిపోయింది''

"అంటే?'' — బాధగా అడిగాడు సూర్యం

"ఆ దృశ్యాన్ని చూసి వాడు మూగవాడైపోయాడు అప్పటికి వాడికింకా — పట్టుమని అయిదేళ్లు కూడా రాలేదు అమ్మతో అన్ని కబుర్లూ చెప్పటం అయ్యాక అమ్మ పోయాక, నాతోనూ ఇంకెవరితోనూ మాట్లాడనని మొరాయిస్తే — నిజం చెప్పలేని నా నాలుకను చీలికలు చేసుకోవాలనుకున్నాను అలా అర్ధరాత్రిళ్లు రావటం లేకపోతే అమ్మ బ్రతికేదేమో అనుకున్నాను దానికి కారణమంతా నేనే అనుకోవటంవల్ల — తమ్ముడి కళ్లలోకి చూడలేకపోయాను

" ఆ 'గిల్టీనెస్'తో — ఇక ఈ ఊళ్లో వుండలేక, తమ్ముడ్ని ఇక్కడే ఓ అనాధాశ్రమంలో చేర్పించి నేను బొంబాయి వెళ్లిపోయాను అక్కడ ఒంటరిగా — కొన్నాళ్లు — తనివితీరా ఏడ్చాను'' — ఓ క్షణం ఆగి చెమ్మగిలిన కళ్లను ఒత్తుకుంది యామిని

"అయితే మీ అమ్మగారు ?'' సూర్యం ఏదో అడుగబోతూంటే —

"అవును సూర్యంగారూ! మా అమ్మ హత్య చేయబడింది'' అంది యామిని

'షాక్' తిన్నాడు సూర్యం 'ఆమె హత్య చేయబడటానికి బలమైన కారణాలు ఏమున్నాయా?' అని కొన్ని నిముషాలు ఆలోచించాడు ఆ తర్వాత తేచి — యామినితో అన్నాడు

"ఇంతకీ మీ తమ్ముడు ఇక్కడే వుంటున్నాడన్న మాట!'' —

"లేదు! ఎక్కడున్నాడో తెలుసుకోవాలని కూడా నేను ప్రయత్నించలేదు''

అర్థంకాక అయోమయంగా చూశాడు సూర్యం

"ఓసారి బొంబాయిలో నన్ను చూసిన శ్రీపతి మళ్లీ ఇక్కడకు తీసుకొచ్చి, తనకు పరిచయం వున్న ఈ హోటల్ యజమానులకు నన్ను పరిచయం చేశాడు వీళ్లు నా అనుభవాలు విన్నారు నా వయస్సుని చూశారు! ఈ హోటల్లో నృత్యం చేసేందుకు కాంట్రాక్టు ఇచ్చారు కొన్నాళ్ళ తర్వాత, తమ్ముడ్ని చేర్పించిన అనాధాశ్రమానికి 'ఫోన్' చేసి తమ్ముడి గురించి అడిగాను

" అంతకు ముందుండే ఆశ్రమం కార్యదర్శి తమ్ముడ్ని ఎవరికో పెంపకానికి ఇచ్చేశారనీ — ఆ వివరాలు కావాలంటే, మరికొన్ని రోజులు పోయాక, పాత రికార్డులన్నీ తిరగేసి చెప్తాననీ, అప్పటి అధికారి చెప్పారు ఎక్కడో ఒకచోట వాడు సుఖపడితే చాలనీ, నా బ్రతుకు చీకటిలోని నీడలు వాడిమీద పడకూడదనీ అనుకున్నాను అందుకే వాడి గురించి నేను మళ్లీ ప్రయత్నం చేయలేదు ఉన్న నాన్నతోనూ, లేని అమ్మతోనూ, వాడ్నికూడా జమ చేసుకున్నాను'' యామిని కనుకొలకుల్లో మళ్లీ కన్నీరు నిలిచింది

"మీ తమ్ముడి పేరేమిటి?'' — ఆతృతగా అడిగాడు సూర్యం

"నూకరాజు! ఆ పేరుతోనే వాడ్ని అనాధాశ్రమంలో చేర్పించాను

సూర్యం కళ్ళల్లో వెలుగురేఖ మెరిసింది

"నూకరాజా?'' — ఆశ్చర్యం, ఆనందం, కలగాపులగంగా కలసిపోయాయి

"ఏం? మీరు చూశారా?'' —

"చూడటం కాదు యామినీ! ప్రస్తుతం రాజా నా దగ్గరే వున్నాడు!'' —

"అంటే?'' — ఈసారి ఆశ్చర్యపడటం యామిని వంతైంది!

"అనాధాశ్రమం నుంచి రాజుని తీసుకెళ్లిన పెద్దమనిషి ఎవరో కాదు మా మావయ్య! తన యింట్లో మగదిక్కు లేని కారణంచేత, తనకు చేదోడువాదోడుగా వుంటాడని, తనకు పరిచయం వున్న అనాధాశ్రమం కార్యదర్శిని ఒప్పించి, రాజును తనతో సిరిపురం తీసుకెళ్లాడు నాలుగు రోజుల క్రితమే మావయ్యతో ఈ ఊరు వచ్చాడు ఇప్పుడు ఇద్దరూ నా దగ్గరే వున్నారు''

విషయం విన్న యామిని చకితురాలయింది

"విధి ఎంత విచిత్రమైంది సూర్యం?''

మెరిసిపోతున్న కళ్ళతో లేచిన సూర్యానికి, ఆశ్చర్యం వేసింది ఇంతవరకూ వైరాగ్యంగా మాట్లాడిన యామినిలో, అంత త్వరలో ఆ మార్పుని తను ఊహించలేదు యామిని చెబుతున్నది వింటున్నాడు

"మమ్మల్ని దూరం చేసుకున్న నాన్నా దూరమవుతున్నా, తనని అపార్థం చేసుకోక, ఆదర్శ ప్రేమకు జీవితం బలిపెట్టిన అమ్మా — ఒకప్పుడు ఎంత దగ్గరగా వున్నారో చూపిస్తే — నేను నీ కింక దూరమయ్యే క్షణం ఇక రాదేమోనని అన్పిస్తోంది''

యువ

"ఏది ఏమైనా పెద్దతరం యువతరాన్ని ప్రోత్సహించాలి అంటే వారి ఆశయాన్ని, ఆదర్శాలను అర్థంచేసుకోవాలి'' అంటున్నది గుడివాడ కాలేజీలో చదువుకొంటున్న ఉప్పలూరి ఉమాదేవి "మనస్సుకి రిలీఫ్ యివ్వటానికి సినిమాలు చూస్తాం అటువంటప్పుడు సినిమాలు వినోదాత్మకంగా వుండి మనస్సుకి హాయి నివ్వాలి గాని యీనాటి సినిమాలు అలా వుండటంలేదు ఏ పిక్చర్‌నీ కుటుంబ సమేతంగా చూడలేకపోతున్నాం'' అని బాధపడింది చిరంజీవి ఉమ



ఈమెకి కథలు వ్రాయడం, స్నేహితులతో సరదాగా సంభాషించడం గ్రటాహాబీలు రేడియోలో మూడు కథలు ప్రసారమైనాయిటకూడా! సినిమాతారల్ని ఒకవేళ "జనసందోహంలో వారు కనపడితే చూస్తుందిట!'' కాని ప్రత్యేకంగా చూడాలనుండదుట (మరి జనసందోహంలో తారలెలా కనపడతారూ? అని) ఆ పిల్ల మాటలలోనే సరదాలిలా వున్నాయి

తరం

"స్నేహితులతో సరదాగా, ఛలోక్తులు విసురుకుంటూ కాలక్షేపం చెయ్యడమే యిష్టం అదే సినిమాకన్న హాయినిస్తుంది రోడ్డుమీద యెన్నో 'గారడీ'లు చేస్తుంటారు కాని చూడటం నాకిష్టముండదు కాలక్షేపానికి పేకాడతాను

మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావును చూసాను కాని చూడాలి అని వుండదు ఎందుకంటే వాళ్ళూ మనలాంటి మనుష్యులే

నా పనులకోసం సాధ్యమైనంతవరకు ఊళ్ళో దేవుడిచ్చిన రెండు కాళ్ళు అనే వాహనంమీద తిరుగుతాను కారణం ? కాళ్ళు ఉపయోగంలో వుండటమే నాకు ఆటలయందు ఇంట్రెస్ట్ లేదు

దొంగచాటుగా కట్నం తీసుకోని తండ్రి కొడుకు నాకు వరుడిగా రావాలని ఆశిస్తాను అలా చేసుకోవాలనే నా ఆశయం

రూపాయి చిల్లర కావాలంటే బడ్డీకొట్లో వక్కపొడి కొంటాను దేశంలో అల్లకల్లోల పరిస్థితి ఏర్పడినప్పుడు ధైర్యంగా అత్యవసర పరిస్థితి అనే సాధనం ద్వారా దేశంలో క్రమశిక్షణను ప్రజలకు గుర్తుచేసిన వ్యక్తి ఆమె (అంటే శ్రీమతి గాంధీ)

రాజకీయాలజోలికిపోను పేపర్‌లో హెడ్‌లైన్స్ ముందుచదువుతాను అంటుందీ అమ్మాయి [వీ★★]

"అంటే ?" — తెల్లబోయాడు సూర్యం

'ఉండు' అంటూ చేతితో సైగ చేసిన యామిని, సూట్‌కేసు తెరచి — ఫొటో ఫ్రేమ్ తెచ్చి — సూర్యం ఎదురుగా, దాని మడత విప్పింది

ఫొటో చూసిన సూర్యం నిశ్చేష్టుడయ్యాడు మాట రాక — "అంటే ?" — "అంటే " అంటూ యామిని వైపే చూపుడువేలు చూపించాడు

"అవును ! ఆయనే అప్పుడప్పుడు దేవుడిలా ఇంటికొచ్చి — అమ్మకి దర్శనమిచ్చే మా నాన్న !"

"కాదు ! మావయ్య ! వెంకట్రామయ్య మావయ్య "

"అవును ! అఫ్‌కోర్స్ ! నీకు మావయ్య అయ్యాకే నాకు నాన్న అయాడు " — అంటూ తల దించుకుంది యామిని

సూర్యం సంతోషానికి అవధుల్లేవు నిశితంగా ఆ ఫొటోని చూస్తూ "అబ్బ ! అత్తయ్య పేరేవిటో ? ఎంత అందంగా వుందో ?" అన్నాడు

"అమ్మ పేరు వసంతకోకిలం ! పేరుకు తగ్గట్టుగా పాడేది ! ఈ జీవితంలో ఆనందంగా పాడుకోవటం కుదరదని, తను ప్రసాదించిన అందాన్ని ఆసరాగా చేసుకుని నన్నిలా బ్రతకమంది !" అంటూ ఏడ్చింది యామిని

సూర్యం యామిని దగ్గరకు వెళ్ళాడు !

"యామినీ ! నీ చీకట్లు కట్లు విప్పుకున్నాయి నిన్ను చూసి మావయ్య ఎంత సంతోషిస్తాడో తెలుసా ?"

"వద్దు సూర్యంగారూ ! అమ్మ పోయింతర్వాత ఆత్మీయతలనన్నీ త్రుంచుకుని, యాంత్రికంగా బ్రతుకుతున్నాను ! ఇందులోనే మనశ్శాంతిని వెతుక్కుంటున్నాను ఇంతమంది ఆత్మీయుల జ్ఞాపకాల మధ్య నే నుండలేను ! నన్ను వెళ్ళిపోనీయండి "

"యామినీ ! మళ్ళీ ఆ దుఃఖ కూపంలోకి వెళ్ళి నువ్ ఏం సాధిస్తావ్ ?"

"ఎక్కడున్నా నేను సాధించగలిగేది అదే !"

"కాదు ! నువ్ సాధించగలిగేది నీకు ఎవరైనా చెప్పేవరకూ తెలియదు ! ఇప్పుడు చెప్తున్నాను విను ! సాధించటానికి ఎక్కడా ఏమీ ఉండదనీ — అదంతా మన మనో దౌర్బల్యమనీ చెప్తున్నాను ! అంతేకాదు ! నీ మనోనిబ్బరానికి నేనున్నానని మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను నువ్ బొంబాయి వెళ్ళటం లేదు "

యామిని సూర్యం కళ్ళల్లోకి సూటిగా చూసింది

"అవును ! నువ్వెక్కడికీ వెళ్ళటంలేదు " రెట్టించాడు సూర్యం

శాసిస్తున్నట్టున్న అతని స్వరంలో యామినికి ఓ వింత ఊరట కలిగింది తృప్తిగా నిట్టూర్చింది అంతలోనే మరేదో గుర్తుకు వచ్చినదానిలా —

"సూర్యంగారూ !" అంది

"ఇప్పుడు నువ్ — కాబరా డ్యాన్సర్‌వి కాదు ! మా మావయ్య కూతురువి ! 'గారూ' అనటం మానేసి 'బావా' అని పిలవాలి " అన్నాడు సూర్యం నవ్వుతూ

కానీ, యామినికి నవ్వురాలేదు బాధగానేఅంది

"నేనిలా బ్రతుకుతున్నానని తెలిసి, నాన్న నన్ను పలుకరిస్తారా ? వద్దు యీ నిజం నాన్నకు చెప్పొద్దు "

"పిచ్చి యామినీ ! మావయ్య చాలా మారిపోయాడు ! ఒకప్పుడు డబ్బు మనిషే అయినా — యిప్పుడు మమకారపు మనిషి ! అయినా, అప్పుడప్పుడూ అదోలా అయిపోతూంటే రాధ గురించే దిగులుపడుతున్నాడని అనుకునేవాణ్ణి మీ జ్ఞాపకాల అగ్నిపర్వతాలు ఆయన గుండెల్లో అనుక్షణం పగులుతున్నాయన్నమాట ! ఆ రోద నుంచి మామయ్యని తప్పిస్తే నీకెంతో ఋణపడివుంటాడు !"

"కాదు సూర్యం ! మేమంతా నీకే ఋణపడి వున్నాం "

"బాకీ విషయాలు తర్వాత చూసుకుందాం కానీ — పిచ్చి పిచ్చి ఆలోచనలలో యింక నీ మనసు పాడుచేసుకోకు !" తేలిగ్గా నిట్టూర్చాడు సూర్యం

"చేసుకోను ! కానీ సూర్యం రాజుగాడేం చేస్తున్నాడో చూడాలని వుంది అమ్మ ఎంత ఘోరంగా చనిపోయిందీ చెప్పి — నాన్న వొళ్ళో ఏడవాలని వుంది !"

"అవును ! యీ విషయం యింకా మావయ్యకు తెలియదేమో ?" అన్నాడు సూర్యం

"ఇన్నేళ్ళయినా యింకా తెలియకుండా వుంటుందా ? కానీ నాన్న రాజుని ప్రేమగా చూస్తాడా ?"

"మావయ్య మాటేమోకానీ — రాజు అంటే రాధకు పంచప్రాణాలు !"

"నిజంగా ?"

"అవును ! రాజుకికూడా రాధంటే ఒళ్ళు మాలిన అభిమానం ! '

"అబ్బ ! రాధ యెంత మంచిది ?"

"నిజమే ! రాధ చాలా మంచిది ! కానీ శ్రీపతే " అర్థోక్తిలో ఆగిపోయాడు సూర్యం

"అవును ! నేను నేను రాధకి చాలా అన్యాయం చేశాము " అంతకుముందు శ్రీపతితో తానెంత చనువుగా ప్రవర్తించిందీ గుర్తు చేసుకోవటానికి ప్రయత్నిస్తూ అంది యామిని

"బాధపడకు యామినీ ! యిప్పుడు శ్రీపతి తన తప్పు తాను తెలుసుకున్నాడు ఇంక తప్పటడుగులు వేయనని రాధకి మాటకూడా ఇచ్చాడు రాధని ఒదిలిపెట్టమని, నువ్ అడిగితే, మరుక్షణంలో నీ 'లెంపకాయ' నీకే తిరిగి యిస్తాడు " నవ్వేశాడు సూర్యం

"నిజంగా ? ?"

"ఆఁ ! " అని ఆమె కళ్ళల్లోకి చూస్తూ — తరువాత —

"అన్నట్టు యిద్దరం — ఆ టిఫిను అలాగే ఒదిలేశాం " అన్నాడు టీపాయ్ మీదకు దృష్టిని సారిస్తూ

"నువ్విలా ఎదురుగా కూర్చుని కబుర్లు చెబుతూంటే నాకు ఆకలే వేయటంలేదు " అంది యామిని

"అలాగా ?" అంటూ యామినిని ఆట పట్టించాడు సూర్యం

15

యామిని దగ్గర్నుంచి బయల్దేరిన సూర్యం ఆఫీసుకు వెళ్ళి కూర్చున్నాడన్న మాటేకానీ పని చేయబుద్ధి కాలేదు అంతకుముందు రెండురోజుల నుంచీ ఆఫీసుకు శలవుపెట్టిన కారణంచేత, టేబిల్ నిండా చూడవలసిన ఫైళ్ళు పేరుకుపోయున్నాయి

అప్పుడే ఒంటిగంట కావస్తోంది

ఏవేవో ఆలోచనలూ ఊహలూ అతని మస్తిష్కంనిండా నిండిపోయి అలజడి రేపుతున్నాయి రెండురోజుల నుంచీ తను యింటికికూడా వెళ్ళలేదేమో — మరీ చిరాగ్గా వుంది ! రాధ పూర్తిగా కోలుకోని కారణంగా, అంతకుముందు రెండు రోజులూ, శ్రీపతి బలవంతంమీద వాళ్ళింట్లోనే వుండిపోయాడు

వెంకట్రామయ్యా శ్రీపతీ !

వాళ్ళ గురించి ఆలోచిస్తూంటే మనుష్యుల్ని పరిస్థితులు ఎలా మార్చేస్తాయో అర్థమవుతోంది త్వరగా యింటికెళ్ళి, వెంకట్రామయ్యకు అన్ని విషయాలూ పూసగ్రుచ్చినట్టు చెప్పాలని వుంది

ఆ ఆలోచన వచ్చాక — మరిక అక్కడ వుండాలని అనిపించలేదు సూర్యానికి మరో రెండురోజులు శలవు పొడిగిస్తున్నట్లు కాగితం రాసి మేనేజర్‌కు పంపించాడు అప్పుడే అక్కడకు వచ్చిన 'ప్యూన్' —

"తమరికోసం నిన్న, డాక్టర్ మోహన్‌గారట— ఎవరో — రెండుసార్లు ఫోన్‌చేశారు " అన్నాడు

"సరే ! నేను కలుసుకుంటాలే" అని చెప్పి బయటకు వచ్చాడు సూర్యం

'డాక్టర్ మోహన్ యెందుకు ఫోన్‌చేశాడో' అనే ఆలోచన మళ్ళీ రాగానే — సూర్యం మనసులో రాజారాంగారు మెదిలారు

[ఇంకా వుంది]



'క్షేత్రయ్య'లో అక్కినేని

అగ్రనటుడు అంగీకరించిన చిత్రాలు

మూడు పదులు నిండిన తర్వాత కూడా విప రీతమైన డిమాండ్ వున్న అక్కినేనిగారిని అగ్ర నటుడు అనడం అతిశయోక్తి కాదు.

మరుజన్మనెత్తిన అక్కినేని చిరంజీవి గాబట్టే మనందరికీ నచ్చే పథకాన్ని అవలంబిస్తున్నారు.

ఇక సినిమాల్లో నటించకూడదు అని నిర్ణయం తీసుకున్న అక్కినేని ఎన్ని చిత్రాలయినా

★ సినిమా విశేషాలు ★

చెయ్యడానికి నిర్ణయించడం, అభిమాను లందరికీ ఆనందదాయకమే.

వెరైటీ పాత్రలు

కుప్పిగంతులేసే పాత్రలకు గుడ్ బై కొట్టారు అక్కినేని. వెరైటీ పాత్రలను ఎంపిక చేసుకుంటూ అభిమానించేవారి మనసుల్లో అమృత వర్షాన్ని కురిపించ నిర్ణయించారు.

మహాకవి క్షేత్రయ్య!

నవరసభరితమయిన "క్షేత్రయ్య" పాత్ర సర్వ జనరంజకంగా అక్కినేని పోషించారు. అన్నితరాల వారి అభిరుచులకు అనుగుణంగా "క్షేత్రయ్య" పాత్రలో అక్కినేని రాణించారు.

రాజశేఖరమ్

సురేష్ అధినేత నిర్మిస్తున్న "సెక్రటరీ" చిత్రంలో రాజశేఖరం పాత్రను అక్కినేని పోషించడం, నవలా రచయిత్రికి, లక్షలాది ప్రేక్షకులకు పూర్ణాహారవిందు లాంటిది.

చక్రధారి

భక్తిరసం అక్కినేని ముఖంలో పలికినట్టు మరొకరికి అసాధ్యమే అన్నది ప్రజాభిప్రాయం. పాండురంగ భక్తుడు 'చక్రధారి' పాత్ర అక్కినేని నటజీవితంలో కలికితురాయి కాగలదు.

మహాత్ముడు!

నిస్వార్థంగా, మంచికి ప్రతినిధిగా, న్యాయానికి ప్రతిరూపంగా కలియుగ కర్ణుడుగా "మహాత్ముడు" చిత్రంలో అక్కినేని నటిస్తున్నారు.

పైనుదహరించిన పాత్రలు ఎంత వుదాత్తమైనవో, మిగతా సంస్థలు నిర్మించబోయే చిత్రాల్లోని పాత్రలు అంత విశిష్టమైనవిగా వుంటాయి.

జగపతి పిక్చర్స్, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, శ్రీనివాసా ఏజన్సీస్, రవిశంకర్ పిక్చర్స్, అన్నపూర్ణా



ఆర్ట్ పిక్చర్స్, శ్రీరామ చిత్ర, కౌముదీ పిక్చర్స్ నిర్మించే చిత్రాల్లో అద్వితీయుడు అక్కినేని అని ప్రేక్షకులు ప్రశంసించే పాత్రలు వుంటాయి.

చలం ద్విపాత్రాభినయం

చలం చిత్రాలపట్ల ప్రజలు ప్రత్యేక అభిమానం చూపిస్తారు అన్న నిజాన్ని పరిశ్రమ ప్రముఖులు అంగీకరిస్తారు. కొన్ని పాత్రలకు చలం మాత్రమే సరితూగగలడని కూడా పరిశ్రమకు తెలుసు.

చలం నటించిన చిత్రాల్లో అపజయాన్ని చవిచూచినవి బహుకొద్దే వుంటాయి.

"పిచ్చోడి పెళ్లి"ని జనరంజకంగా రూపొందించిన కె. ఎస్. రెడ్డి "సీతమ్మ సంతానం' అనెడి చిత్రాన్ని తలపెట్టిన నిజం పాఠకులకు తెలుసు.

విచిత్రమయిన "సీతమ్మ సంతానం' చిత్రంలో చలం వైవిధ్యం వున్న ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

రాఘవ చిత్రంలో చలం

ప్రముఖ చిత్ర నిర్మాత కె. రాఘవ నిర్మిస్తున్న "తూర్పు...పడమర" చిత్రంలో చలం హాస్య పాత్రను పోషిస్తున్నారు.

గడుసరి దాసరి దర్శకత్వంలో చలం నటిస్తున్న హాస్య పాత్ర, జనామోదాన్ని పొందగలదు.

హాస్య పాత్రలకు సుముఖత

రాబోయే చిత్రాలలో హాస్య పాత్రలను పోషించడానికి తను సుముఖంగా వున్నట్టు, చలం యీ విలేఖరికి చెప్పారు.

సంవత్సరానికి పది చిత్రాలు తను నటించాలి అనెడి అభిమానుల కోర్కెను యీ సంవత్సరం నుంచి అమలుపరచదలిచారు, చలం.



'మనుషులంతా ఒక్కటే'లో ఒక దృశ్యం



ఆరాధనకు ప్రేక్షకాదరణ

పుండరీకాక్షయ్యగారి చిత్రాల్లో ప్రేక్షకులను ఆకర్షించే అంశాలన్నీ వుంటాయి అని మరొకసారి నిరూపించే చిత్రమే "ఆరాధన."

సంగీతరసప్రధానమైన యితివృత్తంతోబాటు, సర్వజనసమ్మతమైన కుటుంబ గాథ "ఆరాధన" చిత్రంలో వుంది.

ఈ వర్ణ చిత్రం చూచినవాళ్లందరూ ఒకే అభిప్రాయాన్ని వెల్లడించారు.

"నటరత్న" రామారావుగారి నటన, అగ్ర నటి అభినయ కౌశలం పోటీపడ్డట్టే, హనుమంత రావుగారి సంగీతం, మహమ్మద్ రఫీగారి గానం నువ్వా...నేనా అన్నట్టుగా వున్నవి.

లైలా...మజ్ను రూపకం అపూర్వం

"ఆరాధన" చిత్రంలో 'లైలా ... మజ్ను' రూపకం అపూర్వంగా వుందని, రామారావు... గారిశ్రీగార్లతో లైలా – మజ్ను చిత్రం తీస్తే, బాక్సాఫీస్ హిట్ కాగలదని రషస్ చూచిన రసజ్ఞులు చెప్పారు.

సహాయ పాత్రలను జగ్గయ్య, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, విజయలలిత ప్రతిభావంతంగా పోషించిన నిజాన్ని విమర్శకులు వెల్లడించారు.



మంచిని ఆదరించే మన ప్రేక్షకులు "ఆరాధన" చిత్రానికి అమోఘ ఆదరణ యివ్వగల రని ఆశించడం అత్యాశ కాదేమో !

"ఆరాధన" చిత్రానికి గొల్లపూడి మాటలను, సత్యనారాయణ ఛాయాగ్రహణాన్ని నిర్వహించారు. బి. వి. ప్రసాద్ దర్శకుడు.

"మనుషుల్లో దేవుడు" చిత్రాన్ని మెచ్చిన ప్రేక్షకులు "ఆరాధన" చిత్రాన్ని ఆదరించడం తథ్యం. అన్నపూర్ణా విడుదల.

ప్రజానాయకుడు ఎన్టీఆర్

మూడు దశాబ్దాల నుంచి చెక్కుచెదరని "ఫాలోయింగ్‌ను" చవిచూస్తున్న 'నటరత్న'ను ప్రజానాయకుడు అని సంబోధించడం యెంతేని సమంజసం.

రాబోయే రామారావుగారి చిత్రాలన్నీ "కమర్షి యల్"గా కొత్త రికార్డులను సృష్టించే యోగ్యతను బడసియున్నాయి.

పాత్రల్లో వ్యత్యాసం

ఎన్టీఆర్ నటిస్తున్న చిత్రాల్లో వైవిధ్యంవున్న పాత్రల్లో ఆయన బహుముఖ ప్రజ్ఞా ప్రాభవం ప్రేక్షకులు ప్రశంసించగలరు.

"మనుషులంతా ఒక్కటే" చిత్రంలో ద్విపాత్రాభినయం; 'బంగారు మనిషి' చిత్రంలో బాధ్యత తెలిసిన ఆఫీసరు పాత్ర; 'ఆరాధన' చిత్రంలో సంగీతప్రియుడి పాత్ర; "దీవార్"లో మమతానురాగాలకు ప్రతిరూపమయిన పాత్ర; "నేరం నాదికాదు" చిత్రంలో ఆకలి లేకుండా చేసిన పుత్రుడు

ప్రభాకరరెడ్డి విలనీక

ప్రేక్షకామోదం లభించింది కాబట్టే, పరి శ్రమలో విలన్‌వేషం ఆయన్ను వెతుక్కుంటూ వెళ్తుంది.

దుర్మార్గాన్ని, దౌష్ట్యాన్ని భయంకరంగా భీకరంగా చూపెట్టక చిరునవ్వుతో, తేనెలొలికే భాషణతో, కంటి చూపుతో ప్రదర్శించే విధానాన్ని ప్రేక్షకులు మెచ్చుకుంటారు అనేది నిజం ప్రభాకర రెడ్డికి తెలుసు గాబట్టే, విలన్‌గా ఆయన రాణి స్తున్నారు.

రవిచిత్రావారి "నిప్పులాంటి మనిషి", గజ లక్ష్మి చిత్రవారి "అన్నదమ్ముల అనుబంధం" పద్మ లయా ఆర్ట్ పిక్చర్స్‌వారి "పాడిపంటలు" చిత్రాలు ప్రభాకరరెడ్డిని విలన్‌గా ముద్రించాయి.

ప్రస్తుతం ఆయన నటిస్తున్న చిత్రాల్లో ఎక్కువభాగం విలన్ వేషాలే వున్నాయి. ఆ చిత్రాలు ఏవన.

రాజ్యం కంబైన్స్‌వారి దీవార్; లావణ్య పిక్చర్స్‌వారి "ముగ్గురు మూర్ఖులు" గోపీకృష్ణా మూవీస్‌వారి "భక్త కన్నప్ప" పల్లవి యింటర్నేష నల్‌వారి "ఇద్దరూ ఇద్దరే" త్రివేణీ పిక్చర్స్‌వారి "బంగారు మనిషి" మురళీకృష్ణా ఎంటర్ప్రైజెస్ వారి "దేవుడున్నాడు జాగ్రత్త" ... "పూర్ణమ్మ కథ" అంజలీ పిక్చర్స్ కంబైన్స్‌వారి

'పారుగింటి పుల్లకూర'లో ... కాంచన,



'వజ్రాల దొంగ'లో లత

"మహాకవి క్షేత్రయ్య" ఆర్. కె. ఆర్ట్స్‌వారి "నల్ల రేగడి" చిత్రాలలో ప్రభాకరరెడ్డి దుష్టకార్య నిర్వ హణలో ఎంతటి సమర్థుడో అర్థమవుతుంది.

నటరత్న అంగీకారం

కథకుడుగా, పుత్తమ చిత్ర నిర్మాతగా ప్రభా కరరెడ్డిని ఆంధ్ర ప్రేక్షకులు గౌరవిస్తారు. ఆయన ఆధ్వర్యంలో నిర్మితమయిన చిత్రాలన్నీ (ఒక్కటి తప్ప) ప్రజాదరణ పొందాయి.

"నాకూ స్వతంత్రం వచ్చింది" చిత్ర నిర్మాణ సమయంలో రెడ్డిగారు "నటరత్న" గారిని తన తరువాతి చిత్రానికి అర్థించారు. "నటరత్న" తన అంగీకారాన్ని వ్యక్తపరిచారు.

'పెళ్లాడే బొమ్మ'లో భారతి, రంగనాథ్






'శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీక్లబ్'లో కృష్ణ, జయప్రద

రామారావు చిత్రానికి సి. ఎస్ రావ్ దర్శకుడు

నటరత్న కొత్త తరహా పాత్రను పోషిస్తున్న శ్రీ రామకృష్ణ చిత్రవారి వర్ణచిత్రానికి సి. ఎస్.



'జరుగుతున్న కథ'లో చంద్రమోహన్

రావ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కాంబినేషన్‌లో ఎన్నో విజయవంతమయిన చిత్రాలు వచ్చి వున్నాయి. ఈ కొత్త చిత్రానికి ఆరుద్ర రచనా విభాగానికి, రాజేశ్వరరావు సంగీత విభాగానికి అధిపతులు

'రిపబ్లిక్ డే' నాడు మొదటిపాట రికార్డింగ్ జరిగింది 'నటరత్న'కు రామకృష్ణ పాడారు

సినిమా

రామకృష్ణకు మంచిరోజులు

వచ్చాయి అని ఘంటాపథంగా చెప్పొచ్చు. జోతిష్యం వచ్చినవేళ, గాయకుడు రామకృష్ణ జీవితంలో మంచి జరిగే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

"మహాకవి క్షేత్రయ్య" చిత్రంలో నాగేశ్వరరావు గారికి, "దాన వీర శూర కర్ణ" చిత్రంలో కృష్ణ పాత్రధారికి, "సెక్రటరీ" చిత్రంలో రాజశేఖరం పాత్రధారికి, శ్రీ రామకృష్ణ చిత్రవారి చిత్రంలో రామారావుగారికి, "భక్త కన్నప్ప" చిత్రంలో కృష్ణంరాజుగారికి చిరంజీవి రామకృష్ణ పాడారు. రామకృష్ణ వాయిస్‌లోని "బేస్" రామారావు, నాగేశ్వరరావు గార్లకు సరిగ్గా సరిపోతుందన్న సత్యాన్ని సంగీత దర్శకులు కాదనరు.

కృష్ణ ద్విపాత్రాభినయం !

"పాడిపంటలు" చిత్రం ప్రేక్షకాదరణ పొందడంలో, పద్మాలయా సంస్థను అపజయం యెరుగని సంస్థగా పేర్కొనవచ్చు.

"దేవుడుచేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు" చిత్రాలు ఆర్జించినదానికన్నా మిన్నగా "పాడిపంటలు" ధన ఖ్యాతులను తెస్తున్న నిజాన్ని యెవరూ కాదనలేరు.

పద్మాలయా అధినేత శ్రీ హనుమంతరావును యీమధ్య కలిసినపుడు, తర్వాతి చిత్రం గూర్చి అడిగాను.

ప్రజలు మెచ్చి, కృష్ణగారికి 'జేమ్స్‌బాండ్' పట్టం యిచ్చారే. ఆ ఆదరణకు పాత్రమయిన యాక్షన్ చిత్రాన్ని నిర్మించ నిర్ణయించినట్లు చెప్పారు

ఇంతవరకూ ఎవరూ తీయని విధంగా, పూర్తిగా అవుట్‌డోర్ లొకేషన్‌లో, అండమాన్ పరిసర ప్రాంతాలలో పద్మాలయావారి వర్ణచిత్రం షూటింగు జరుగగలదని, నిర్మాత హనుమంతరావుగారి ద్వారా తెలుసుకున్నాను.

హీరో కృష్ణ వైవిధ్యం వున్న ద్విపాత్రాభినయం చేసే సరికొత్త యాక్షన్ చిత్రానికి కథ, కథనం, దర్శకత్వం బాధ్యతలను "అర్ధరాత్రి" ఫేమ్ పి. సాంబశివరావు స్వీకరించారు. మాటలకు మహారథి, సంగీతానికి మహదేవన్, ఛాయకు పుష్పాల గోపాలకృష్ణ అధిపత్యం వహిస్తారు.

కృష్ణ చిత్రాలకు జై !

రాబోయే కృష్ణ చిత్రాలకు "జై" కొడ్తారు. ప్రేక్షకులు హర్షించే విధంగా ఆయన చిత్రాలు రూపొందించబడ్డాయి.

ఆర్. కె. ఆర్ట్స్‌వారి "నల్లరేగడి", విజయా ప్రొడక్షన్స్‌వారి "శ్రీరాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్", ఎస్. ఎ. మూవీస్‌వారి "కొల్లేటి కాపురం" చిత్రాలు ఆంధ్ర ప్రేక్షకుల ఆమోద ఆనందాలను అందుకునేది తథ్యము. ఈ చిత్రాలలో కృష్ణ నటన ఎంతో వుదాత్తంగా, గంభీరంగా, వున్నతంగా వున్న నిజాన్ని మనమున్న ప్రేక్షకులు అంగీకరించకమానరు.

నూతన సంవత్సరం "కృష్ణ" గారికి శుభయోగాన్ని ప్రసాదించగలదన్న నిజానికి తార్కాణమే "పాడిపంటలు" సాధించిన అసాధారణ విజయము.

ఆరంభ విజయము తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చక మానదు. అందుకే "కృష్ణ చిత్రాలకు జై" అని రాయగలిగాను.



'ప్రేమ మందిరం'లో జి. వరలక్ష్మి, శ్రీధర్

అందరూ అసూయపడేలా మిమ్మల్ని తీర్చి దిద్దే
40 ఆకుపచ్చని ఛాయలు, డిజైన్లు. పాలియెస్టర్ మరియు
పాలియెస్టర్ మిశ్రిత బట్టలలో ఆకర్షణీయమైన 260 ఛాయలు
మరియు డిజైన్ల శ్రేణి–నేటివరకూ ఎవరూ, ఎప్పుడూ, ఎక్కడా
సమకూర్చని విస్తృత శ్రేణిలో ఇవి కేవలం ఒక భాగం మాత్రమే.

ఊహాతీతమైన రంగులు
ఉవ్విళ్ళూరించే డిజైన్లు



మదురా బట్టలు

మదురా కోట్స్ వారి ఉత్పాదన

127 TEL

డిస్ట్రిబ్యూటర్లు : మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ—520001. మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్, (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు—600001. మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, 7—3—710 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు—500003.

రిటైల్ షో రూమ్స్ : చెట్టినాడ్ ఏజన్సీస్, 40, మవుంట్ రోడ్డు, మద్రాసు—600006. మధుర ఫాబ్రిక్స్ రిటైల్ షాప్, 7—6—624 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్—500003.



పుణ్యంకొద్దీ పురుషుడు'లో ఒక దృశ్యం

సినిమా

కన్నప్ప చిత్రం కృష్ణంరాజుకు కొత్త కిరీటం

గోపీకృష్ణా మూవీస్ నిర్మించిన భక్త కన్నప్ప వర్ణ చిత్రం, కృష్ణంరాజు నట జీవితంలో కలికితురాయి అయ్యేది తథ్యము అనిపించేవిధంగా ఆ పాత్రకు నూరుశాతం న్యాయం చేశారు

అర్జునుడుగా తిన్నడుగా, భక్తి పారవశ్యం నిండిన కన్నప్పగా కృష్ణంరాజు వైవిధ్యం చూపెట్టి సెహభాష్ అనిపించుకున్నారు

తిన్నడి ధర్మపత్ని నీలగా వాణిశ్రీ ఆ పాత్ర యొక్క పవిత్రతను భద్రతను చక్కగా పరి రక్షించారు

పూజారి పాత్ర రావుగోపాలరావుకు ముత్యాల ముగ్గు అంత పేరును తేగలదు

'ఇద్దరూ ఇద్దరే'లో కృష్ణంరాజు, శోభన్



సహాయ పాత్రధారులగు శ్రీధర్ ప్రభాకర రెడ్డి జయమాలిని జాన్సీ బాలయ్య పి ఆర్ వరలక్ష్మి సరయిన న్యాయం చేకూర్చారు

హాస్య పాత్రను సారధి సమర్ధవంతంగా పోషించారు (ఇకపై సారధిని మెయిన్ కమెడియన్‌గా పెట్టుకోవచ్చు)

బాపూ ఆధిక్యత !

భక్త కన్నప్ప'' చిత్రం సర్వజనరంజకంగా పదే పదే చూడతగే విధంగా బాపుగారు ప్రతి దృశ్యాన్ని రమణీయంగా రూపొందించారు

సత్యం రమణగార్ల పాత్ర

''కన్నప్ప'' చిత్రానికి సత్యం సంగీతం ముళ్ళపూడి సంభాషణం యస్సెట్‌గా వున్నాయి వి ఎస్ ఆర్ స్వామి పనితనాన్ని వేనోళ్ల పొగడాలి

కృష్ణవేణి చిత్రాన్ని మించిన ఆదాయాన్ని, యశస్సును భక్తకన్నప్ప చిత్రం ఆర్జించగల అర్హతను బడసియున్న నిజాన్ని ప్రేక్షకులు అంగీకరిస్తారు

లక్ష్మి ఫిలింస్ ద్వారా యీ చిత్రం విడుదలవుతుంది

ప్రేమబంధం !

విక్టరీత్రయం విశ్వనాథ్ శోభన్ వాణిశ్రీ పాల్గొన్న సత్య చిత్ర వారి '(ప్రేమబంధం'' వర్ణ చిత్రం నూతన సంవత్సరంలో విజయాన్ని చవిచూడ గలదన్న నిజాన్ని, పరిశ్రమలో పలువురు పలుకుతున్నారు

''తాసిల్దారుగారి అమ్మాయి చిత్రం ద్వారా ఉత్తమశ్రేణి సంస్థగా పేరందిన సత్య చిత్ర, అందిస్తున్న ఆణిముత్యమే ''ప్రేమబంధం''

''ప్రేమబంధం'' చిత్రానికి మహాదేవన్ గొల్లపూడి, జి కె రాము సంగీత రచనా, ఛాయాగ్రహణ శాఖల వైభవానికి కృషి చేశారు

దేవదాస్ ప్రద !

సహాయ పాత్రలను దేవదాస్, జయప్రద, జయమాలిని, రావుగోపాలరావు పోషించారు ఈ చిత్రంలో షావుకారు' జానకి, సత్యనారాయణ పోటీ పడి నటించారు

విశ్వనాథ్‌గారి దర్శకత్వం చిత్రం ఆద్యంతం విజయయాత్ర చేసిన ప్రతిఫలంగా ప్రేమబంధం' అన్ని రంగాలవారినీ ఆకర్షిస్తుంది

సత్య చిత్ర అధినేతలు సత్యనారాయణ సూర్యనారాయణగార్ల కృషికి ఆంధ్ర ప్రేక్షకులు అఖండ సన్మానం చేస్తారు లక్ష్మి ఫిలింస్ ద్వారా యీ చిత్రం విడుదలవుతుంది

దేవుడు చేసిన బొమ్మలు

లక్ష్మి ఫిలిమ్ ఆర్ట్సు అనెడి నూతన చిత్ర నిర్మాణ సంస్థ తలపెట్టిన చిత్రం పేరు యిది ఈ చిత్రానికి కధ, సినిమా అనువాదం, దర్శకత్వంను హనుమాన్‌ప్రసాద్ నిర్వహిస్తున్నారు

తల్లీ కూతుళ్లు, శారద తిరపతి చిత్రాల



కథనాలలో ప్రముఖ పాత్ర వహించి యెన్నో చిత్రాలకు అజ్ఞాతంగా తన మేధస్సును అర్పించిన ప్రతిభావంతుడే యీ హనుమాన్‌ప్రసాద్

'రాధమ్మ పెళ్లి, స్వర్గం—నరకం' చిత్రాల సమర్పకుడు, వ్యాపార దక్షత తెలిసినవాడు అగు రామతారకంగారి ప్రోత్సాహ ప్రోద్బల ప్రతిఫలమే హనుమాన్‌ప్రసాద్ దర్శకుడు కావడం

''దేవుడు చేసిన బొమ్మలు' చిత్రంలో మురళీమోహన్ జయసుధ ముఖ్య జంటగా నటిస్తున్నారు

— శ్రీనివాస్



'బంగారు మనిషి'లో ఎన్. టి. ఆర్., లక్ష్మి

డాక్టర్ సలహాలు

పి. కె. ఆర్. — నెల్లూరు

'బ్రెస్ట్ కాన్సర్' లక్షణాలు ఏమిటి? ఈ వ్యాధి ఎందుకు వస్తుంది ?

★ ఈ రోగానికి, నిరూపింపబడిన కారణం అంటూ ఏదీ యింతవరకు తెలియదు.

"కేన్సర్" అనే దాన్ని వ్యావహారికంగా "పుట్ట కురుపు" అని అంటారు. "పుట్ట" అనే దానికి అర్థం అందరికీ తెలిసినదేగా! ఈ పదంవల్ల మనం తెలుసుకోవలసింది, నానాటికీ వృద్ధిచెందుతూ, పెద్దగా పెరిగిపోవటం అనేది ముఖ్యమైంది.

ఇలా స్త్రీలలో రొమ్ములలో యేర్పడే పుట్ట కురుపుని 'బ్రెస్ట్ కేన్సర్' అంటారు. నానాటికీ, అది పెరుగుతూ వుండాలంటే స్థలం అవసరంకదా! అదే "వాపు." వాచినట్లు వుందంటేనే దాని చుట్టుప్రక్కల వున్న భాగాలకు వత్తిడి కలిగిస్తుందని, దానివల్ల "నెప్పి" కలుగుతుందనీ తేలికగా చెప్పవచ్చుగా! పెరుగుతూపోవటం అనేది ఒక హద్దుమీరి స్థలం సరిపోకపోతే ఆ చోటునుంచి క్రిందికి, ప్రక్కలకు, మీదికి విస్తరించటం తద్వారా ఈ రోగ జీవాంశాలు రక్తం, లింఫ్ ద్రవాలలో కలిసి, శరీరంలో యితర భాగాలకు విస్తరించడం ఆయా చోట్ల ఈ పుట్టలు యేర్పడటం ఈ రోగ లక్షణాలు.

పి. కె. ఆర్. — వైజాగ్

నాకు 'మెన్సెస్' అంటే ఇష్టములేదు. కనీసం 3 సం.ల వరకైనా మెన్సెస్ అవకుండా మార్గము వున్నదా ?

★ ప్రకృతిసిద్ధంగా స్త్రీ సహజమైనదానిని యిష్టంలేనంత మాత్రాన యెంతకాలం రాకుండా మానుకోగలరు. ఆధునిక వైద్యావిధానంలో మూడు సం.లే ఖర్మ — యెన్ని సం.ల వరకైనా రాకుండా ఆపవచ్చును. కానీ ప్రకృతికి వ్యతిరేకంగా చేసిన ప్రతిచర్యకు, ప్రతీకారచర్య తప్పక వుంటుందనే విషయాన్ని మాత్రం గమనించవలసి వుంటుంది.

ఆధునికంగా ప్రస్తుతం వాడబడుతున్న "మాత్రలు" కూడా 21 రోజులు మాత్రమే వాడాలని, తర్వాత ఒక వారంలోగా మెన్సెస్ (ఋతుక్రమం) తప్పక వస్తుందనీ — తెలుసుకోవడం చాలా ముఖ్యం! అసలు రాకుండా శస్త్రచికిత్స ద్వారా మాత్రమే సాధ్యం!!

ఆర్. ఎస్. గుంతకల్లు

నా వయసు 17 —సంవత్సరములు. నేను తెల్లగా వుంటాను. కాని నా మెడ, మోచేతులు, నడుము నల్లగాను మిగతా భాగాలలోని చర్మం తెల్లగాను వున్నది. దానికి కారణ మేమిటి ? నేను రక్త పరీక్ష చేయించుకోవలెనా?

★ ఎంతటి తెలుపు (ఫేర్ కాంప్లెక్షన్) రంగుగల చర్మం ఉన్నవారైనా, వాతావరణ ప్రభావానికి లోనవటం సర్వసాధారణమైనదీ, తప్పించుకోలేనటువంటిదీ అయిన విషయం.

మీరు నల్లగా అయినట్లు వ్రాసిన భాగాలను పరిశీలిస్తే, అవి సూర్యరశ్మి ఎక్కువగా తగిలే భాగాలని, నడుమువద్ద — 'పరికిణీలు' లేక 'లంగాలు' గట్టిగా బిగించి కట్టుకోవటంవల్ల — నిరంతరం రాపిడికి లోనై ఏర్పడిన నల్లరంగు మాత్రమే అని తెలుస్తుంది. ఈ భాగాలతో పోల్చిచూస్తే మిగిలిన భాగాలు మరింత తెల్లగా కనబడతాయని వేరే చెప్పనక్కరలేదుగా! ఆ భాగాలలోని చర్మం తెల్లగానే ఉండటానికి ఆ భాగాలు వస్త్రాలతో సదా మూయబడి వుండటమే కారణం !!


టి. ఎస్. — హైదరాబాద్


కొన్ని నెలలుగా నాకు నాలుక పూస్తున్నది. అప్పుడప్పుడూ నంజుపొక్కులుగూడా వస్తున్నాయి. పటిక, గ్లిసరిన్ వాడినా ఫలితము కన్పించలేదు. ఈ విధముగా ఎందుకు వస్తుంది ? తగ్గవలెనంటే ఏమి చెయ్యాలి ?

★ నాలుకమీద తరచు పుండ్లు (అల్సర్) ఏర్పడటం అనేది ఆహారంలో "రిబోఫ్లేవిన్" అనే విటమిన్ బి—2 అనే పదార్థం లోపించటంవల్లగాని, ఒకవేళ ఆహారంలో సమృద్ధిగా వున్నా శరీరం దానిని సరిగా లోనికి సంగ్రహింపలేకపోవటంవల్లగాని ఏర్పడతాయి.


ఆహారంలో లోపం రావటం — బియ్యాన్ని 2, 3 సార్లు "పాలిష్" చేసినతర్వాత గాని — వాడకపోవడం అన్నిటికన్నా ముఖ్య కారణం! దంపుడు బియ్యంలో యీ 'బి—2' విటమిన్ యెక్కువగా వుంటుంది. అలాగే అన్నం వండే సమయంలో వార్చబడే "గంజి"లో యీ పదార్థం యెక్కువగా వుంటుంది. నిరంతరంగా యీ "పుండ్లు" పోవాలంటే పైన తెలిపినవాటిని సరిదిద్దటం, కామంచి ఆకు రసం, సగ్గుబియ్యం జావ, కొబ్బరిపాలు, నానవేసిన శెనగలు వాడటం మంచిది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు


రైలు కదిలి పోతోందంటూ
అన్ని నాల్గుప్లేట్ల టిఫినుకూ
డబ్బు లివ్వనేలేదు! కనీసం ఆ
ప్లేటూ గ్లాసన్నా
ఇచ్చి వెళ్లక
తల్లో!
RLY CANTEEN
శ్రీనివాస్


మా అబ్బాయి పెన్సిళ్ళు దొంగిలించాడని
తరిమేసారట! వాడికేం ఖర్మండీ?
రోజుకొక పెన్సిలు ఆఫీసునుండి తెచ్చి
నేనిస్తున్నానే .....
సుందర కేశవులు

☆ దొరలు - దొంగలు ☆


నేన్నకిచ్చినవి ఇరవై ఇంగ్లీషు
నవలలైతే, నువ్వు నలభై తెలుగు
నవలలు ఎలారాసావే అక్కా?!.....
Nani


నీకొచ్చిన బూతు మాటలు కొన్ని చెప్పవోయ్.
సినిమాకు పాట రాయాలి - ప్లీజ్!

మన మంజుల సి.ఐ.డి. ఆఫీసరుగా అద్భుతంగానూ
యం.జి.ఆర్. ద్విపాత్రాభినయంతో అమోఘంగానూ
నటించి, మిమ్ము ఆనందడోలికలలో
ముంచెత్తగల భారీచిత్రం!



తప్పక
చూడండి!

భాస్కరరావు & బ్రహ్మయ్య సమర్పించు పద్మజయ ప్రొడక్షన్స్ వారి

వజ్రాల దొంగ

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాతలు: N.కుమారస్వామి–M.సత్యం

విజయా రిలీజు

VIJAYA

Ketha ARTS

వెన్నెల కన్నెలు

(18వ పేజీ తరువాయి)

ఇప్పుడే మూడ్నెల్లుంటాను చూసేసుకోండి అంది జ్యోత్స్న

"మా పెళ్లంటే పంపడా మీ ఆయన ఇంత త్వరగా నేను వెతుక్కోలేను బాబూ నేను చేసుకోబోయే వ్యక్తితో నేను మాట్లాడి అన్నీ తెలుసుకునిగాని చేసుకోను"

"ఏం మాట్లాడతావు చంద్రా" కుముద అడిగింది

"ఏం మాట్లాడతానేమిటి? అన్నీ అడిగేస్తాను నన్ను పి హెచ్ డి పూర్తి చెయ్యనివ్వాలి నేను ఉద్యోగం చేస్తే చేరుతాను ఒకవేళ వేరే ఊరయితే అక్కడ నాకు ఉద్యోగం ఉండాలి నీలాగా నాన్నగారితో అడిగించను"

"అలాగే! చెప్పినంత తేలిక కాదు మాట్లాడటమంటే"

"చూస్తూ ఉండు చేస్తానో, చెయ్యనో" ఛాలెంజి లన్నట్టు చెప్పింది

"జ్యోత్స్న విశాఖపట్నం, కుముద బొంబాయి, వెరోమూల. మేమిద్దరమే ఇక్కడ ఉండేది" ఇంతసేపటినించి మనసులో ఉన్న మాట పైకి అంది శశి.

ఆ మాట వినగానే కాస్సేపు ఎవరూ మాట్లాడలేదు

"నా సంగతి ఈ నాలుగేళ్లలో అలవా టైంది కదా, కుముద వస్తూనే ఉంటుంది తిరుపతికోసం" సమాధానపరచడానికన్నట్టుగా జ్యోత్స్న అంది

"కాని నలుగురు ఒకేసారి కబుర్లు చెప్పు కోవడం ఇప్పటిలాగా కుదరదు జ్యోత్స్న, కుముద పుట్టిళ్లకి ఒకేసారి వస్తారన్న నమ్మకం ఏం ఉంది చంద్ర ఉన్నా ఆ అమ్మాయి దూకుడు ధోరణి, తన నిదానం సమాంతరంగా ఉంటాయి తమ మధ్య కుముద వంతెన లాంటిది చంద్రకి ఉత్తరాలు రాయడం విసుగు జ్యోత్స్న రాయదు ఇంక తను, కుముద మాత్రం రాసుకుంటూ ఉండాలి" తన ఆలోచనల్లో మునిగిన శశిని మిగిలిన ఇద్దరూ హెచ్చరించారు ఇంక వెడదామని

అనుకున్నట్టుగా కుముద పెళ్లి! మళ్లీనెల తొమ్మిదికే అయిపోయింది పెళ్లివారు అసలు పెళ్లివారులాగా ప్రవర్తించలేదు. కట్నం ఒక్కమాటుగా అడిగినా అదిలేదు,

మా పిల్లలకు అవసరం
పుష్టికరమైన ఆహారం
మా పైర్లకు అవసరం
విజయ్



పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదా అని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే, పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి

భాస్వరం, పొటాష్‌లు వాడినప్పుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధిక రాబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని ఋజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరి పంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ	ఎకరాకు రాబడి రూ
50 కిలోల నత్రజని	20	1080	1500
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ 225/- అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ 900/- ఎక్కువ ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24 24-0


విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS

విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే
యీక్రింది చిరునామాకు వ్రాయండి
తగిన సలహాలను, కరపత్రాలను
ఉచితంగా మీకు అందజేస్తారు

ఏరియా మేనేజర్,
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028



ఇదిలేదు, అనలేదు. పేచీ పెట్టడానికి అటు ఎవరూ లేరు కూడా. నూతన దంపతుల్ని వాళ్ళ స్నేహితవ్వారు ఏకంగా తీసు కొని వెళ్ళిపోయి, అక్కడ కొన్నాళ్ళు కలిసి వుంటారని, అతని శలవయిపోయాక ఇద్దరూ ఇటువచ్చి రెండురోజులుండి బొంబాయి వెడ తారని చెప్పి అంలా వెళ్ళిపోయారు. కళ్ళ నీళ్ళతో స్నేహితులకి చెప్పి వెళ్ళింది కుముద ఎర్రగా, సన్నగా, పొడుగ్గా వున్న సుబ్బారావు చూడగానే చాలా రిజర్వుడు అనిపించినా కుముద స్నేహితులని పరిచయం చెయ్యగానే చాలా గౌరవంగా మాట్లాడాడు "కుముదలాగే కుముద భర్త కూడా స్నేహశీలి ఒది అదృష్ట వంతురాలు" లనుకున్నారు ముగ్గురూ

కుముద బొంబాయి వెళ్ళేముందు రెండు రోజులే వుంది హైదరాబాదులో మళ్ళీ నలుగురూ కలుసుకున్నారు ఈసారి సుబ్బారావు కొత్తపోయి వాళ్ళతో బాగా కబుర్లు చెప్పాడు సహజంగా గంబీరంగా వుండే కుముద ఎంతో సంతోషంగా కన్పించింది. పెళ్ళయిన కొత్తలో జ్యోత్స్నలో లేనిదేదో కుముదలో కన్పించింది శశికి. కాని ఆమాట చంద్రతో అనలేదు మళ్ళీ జ్యోత్స్న భర్తని ఏదో ఒకటి అంటుం దన్న బయంలో

కాలేజీలో ఉన్నప్పటిలా రోజూ కలుసుకో లేకపోయినా, ముగ్గురూ ఒకే ఊళ్ళో ఉన్నా రన్న తృప్తి ఉండేది ఇన్నాళ్ళు ఇప్పుడు కుముద కూడా వెళ్ళిపోవడంలో శశికేమో తను ఒంటరిదైపోయినట్లనిపించింది చంద్ర తప్పకుండా వారానికో, పదిరోజులకో వస్తుంది ఏదో మాట్లాడుకుంటారు కాని

వెన్నెల కన్నెలు

నలుగురూవున్న తృప్తి మాత్రం ఇద్దరికీలేదు ఆ సంగతి ఇద్దరికీ తెలుసు పిల్లవాడికి మూడవనెల వెళ్ళబోయేముందు జ్యోత్స్న విశాఖపట్నం వెళ్ళిపోయింది. "ఇప్పుడు జ్యోత్స్న పెళ్ళికాకముందున్నట్లు ఉంది అక్కడికి వెళ్ళాక ఎన్నాళ్ళు ఇంత ఆరోగ్యంగా ఉంటుందో" అనుకున్నారు శశి, చంద్ర

జ్యోత్స్న వెళ్ళకముందే కుముద దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది. ముగ్గురికీ కలిపి చాలా పెద్ద ఉత్తరం రాసింది. పెళ్ళయ్యాక అత్తవారింటికి వెళ్ళినప్పటినుంచీ, ఆ పల్లె టూరు, వాళ్ళపద్ధతులు, బొంబాయి వెళ్ళాక ఆ జీవితం ఎలా ఉన్నదీ అన్నీ రాసింది. ఉత్తరంలో ప్రతి అక్షరం కుముద ఎంత సంతోషంగా ఉందో చెప్తోంది భర్తపొద్దున్న 8 గంటలకి వెడితే వచ్చేటప్పటికి సాయంత్రం

ఆరవుతుందని, కంపెనీవాళ్ళు ఇల్లు ఇచ్చారని కొత్తకాపురానికి అన్నీ కూర్చుకుంటున్నానని, అతను వెళ్ళాకే ఇంటిపనంతా చేసుకుంటానని రాసింది "సెలవుల్లో తెలిసినవాళ్ళ యిళ్ళకి వెడతామని, భర్తకి సినిమాలమీద అంత ఆసక్తి లేదని, వారం అంతా బొంబాయి లాంటి ఊళ్ళో పనిచేసి, శలవురోజున మూడు గంటలు ఆ జైల్లో కూర్చోడంకన్నా,హాయిగా ఇంట్లో కూర్చొని కబుర్లు చెప్పుకోవచ్చు" అంటాడని రాసింది, ఉత్తరం అంతాచదివాక చంద్ర

"అమ్మాయి వ్యవహారం చూస్తే చదువు గుంటకట్టి గంట వాయిద్యం వాయించి

నట్టుందే" అంది.

"ఇప్పుడుకూడా చదువేనా, కొత్త సంసారం, కాస్త స్థిరపడనీ, అయినా కుముద బాధ్యత మర్చిపోదులే" జ్యోత్స్న సమర్థిం చింది

ఎక్కడివాళ్ళక్కడ ఎవరిగొటేన్లోవాళ్ళుండి పోయారు కుముద తప్పకుండా శశి చంద్ర లకి ఉత్తరాలు రాస్తుంది జ్యోత్స్న ఇంక ఆ సంవత్సరంలో రాలేదు కుముద మాత్రం ఒకసారివచ్చి ఒక పదిరోజులుండి రిసర్చి వర్కు చూసుకుని వెళ్ళింది ఏమైనా పెళ్ళయి బాధ్యతలు మీదపడ్డాక ముందు సాగినంత ఉత్సాహంగా, చురుకుగా చదువు సాగదని అనుభవపూర్వకంగా తెలుసుకుంది చంద్ర మాత్రం అయిదేళ్ళలోగా థీసిస్‌రాసి డాక్టరేటు పుచ్చుకోవాలని పట్టుదలలో పని చేస్తోంది.అనుకున్నదానికన్నా ఒక నాల్గు నెలలు ఆలస్యంగా థీసిస్ సబ్మిట్ చేసింది కుముద ఈసారి శుభవార్తతో వచ్చింది ఈ వార్తకి స్నేహితులిద్దరూ సంతోషించినా థీసిసు వెనకపడిందని చంద్ర నొచ్చుకుంది


"అసలు పూర్తిచేస్తావా ? రఫ్ రాయడ మైనా అయిందా ?" నిలదీసి అడిగేసింది

"తప్పకుండా చేస్తాను ఇప్పుడు అయి నంత గైడుకి చూపించి, అవుననిపించుకుని వెడితే, మళ్ళీ వచ్చేటప్పటికి పూర్తిచేసుకుని వచ్చి ఇక్కడే టైపు చెయిస్తాను అప్పుడు మూడు నాలుగు నెలలుంటాను కదా అయినా ఇప్పుడు మానెయ్యడానికి వీలులేదు "చదువు కుంటున్న అమ్మాయిని చేసుకుని, చదువు పాడు చేశానన్న అప్రతిష్ట నాకు లేవద్దని" అంటారు మావారు "ఎంతైనా సంసారం సాగరం కదా మునుపు ఉన్నంత తీరికెలా ఉంటుంది" సమాధానం చెప్పింది కుముద. వెళ్ళేటప్పుడు మాత్రం "మీరు కూడా పెళ్ళిళ్ళ సంగతి ఆలోచించండి ఎప్పుడో ఒకప్పుడు స్థిరపడటం మంచిదికదా" ఒక సలహా ఇచ్చి వెళ్ళింది

కుముద వెళ్ళాక మూడు నెలలకి శశి కుముదకి చాలా పెద్ద ఉత్తరం రాసింది

"ప్రియమైన కుముదా,

నువ్వేదో ఇన్‌ఫర్‌మేషన్ కావాలని రాశావని, పంపానని చంద్ర చెప్పింది, ప్రత్యేకం రాయ డానికేమీలేక ఈమధ్య నీకు ఉత్తరం రాయ డానికి బద్ధకించాను అనుకోకుండా మొన్నీ మధ్య జ్యోత్స్న వచ్చి నాలుగురోజులుండి



వెన్నెల కన్నెలు

వెళ్లింది ఎవరిదో పెళ్లికి వచ్చారుట మళ్లీ అయిదోనెల ఈసారి పిల్లవాడికి సంవత్సరంన్నర దాటిందని సంతోషిస్తోంది మళ్లీ విశాఖ పట్నం అత్తవారింటి రూపం వచ్చేసింది మురళీకృష్ణగారు కూడా వచ్చారు. నేను వెళ్లేటప్పటికి ఇంట్లో లేరు చంద్ర పని ఉందని నాతో రాలేదు ముందే జ్యోత్స్నని చూసివచ్చి నాకు చెప్పింది ఈ ఉత్తరం ప్రత్యేకం ఎందుకు రాస్తున్నానంటే రెండు మంచికబుర్లు చెప్పడానికి చంద్ర తనే రాస్తానని అంది ఒకటి చంద్రకి డాక్టరేటు వచ్చినట్టు అనఫీషియల్‌గా తెలిసింది వైవా వోసిలో ప్రొఫెసర్లని ఇంప్రెస్ చెయ్యలేక పోయానేమో అని భయపడింది మన ప్రొఫెసరు అదేమీ లేదన్నారుట త్వరలోనే ఎనౌన్సు చేస్తారుట రెండోది చంద్రపెళ్లి మాటల్లో చెప్పటమేకాదు. చేసికూడా చూపించింది తను కోరినట్టుగా అతనితో తనే మాట్లాడి కట్నం ఇవ్వకుండా చేసుకుంటున్నానని చెప్పింది చంద్ర వాళ్ల పెద్దనాన్నగారి కొడుకు పెళ్లికి వెళ్లింది రెండునెలల క్రితం అక్కడ అతను పరిచయం అయాడుట మెడికల్ సూపర్‌వైజరుగా పనిచేస్తున్నాడట బెంగుళూరులో అదెప్పుడూ చెప్పేదికదా ! డిగ్రీలు చూసి చేసుకోకూడదని అతను బి యస్‌సి పేరు సూర్యనారాయణట పేరొక్కటే నాకు నచ్చలేదని చెప్పింది కొంపదీసి ఈమాట అతనికి కూడా చెప్పేసిందేమో అని భయమేసి అడిగాను ఇంకా చెప్పలేదుట, కాని చెప్తుందిట దీని ధైర్యం చూడు, చంద్రికి కాబోయే భర్త జ్యోత్స్న ఆడపడుచువాళ్లకి చాలా మంచి స్నేహితుడుట అతను కబుర్లు చెప్పటం మొదలు పెడితే పక్కవాళ్లెవరికీ మాట్లాడే ఛాన్సు ఉండదని, చాలా సరదా అయిన వాడని జ్యోత్స్న చెప్పింది. నెలకి ఇరవై రోజులు క్యాంపులో ఉంటాడట చంద్ర ఉద్యోగం వదలనని, అలను కూడా ఊళ్లో ఉండ నప్పుడు ఊరికే ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోడం ఎందుకని" అంటోంది నెలకి 4, 5 రోజులు వీలైతే ఓవారం ఇక్కడ పనినిబట్టి అతనే వచ్చి ఇక్కడ ఉంటాడని అంది. అందుకు అతనేమీ అభ్యంతరం చెప్పలేదుట కాని నాకే ఎందుకో ఈపద్ధతి నచ్చలేదు. పెళ్లయాక ఎక్కడివాళ్లు అక్కడ ఉంటేనే బావుంటుంది కదా ! నువ్వేమంటావు ? ఇంకో రెండు నెలలదాకా ముహూర్తాలు లేవుట. అంతకన్నా ముందే నువ్వు ఇక్కడికి వచ్చేస్తావేమో ! జ్యోత్స్న వస్తుందో, రాదో తెలియదు

ఇంక నాగురించి రాయటానికేమీ లేదు. ఇంట్లో అంతా బాగానే ఉన్నారు. అమ్మ నాన్నగారు పెద్దవాళ్లయి పోతున్నారు వయస్సు వల్ల ఏవో బాధలు తప్పవు * చిన్నన్నయ్యకి కూడా ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది• అంతా ఒకేచోట ఉండవచ్చు ననుకున్నాము. పెళ్లయినప్పటినుంచీ విడిగానే ఉండటం వల్లనేమో చిన్నవదినకి కలిసి ఉండటం ఇష్టంగాలేదు నీకు తెలుసుకదా, నాన్నగారికి ఇలాంటి గొడవలు ఇష్టం ఉండవని కలిసి ఉండలేకపోతే వేరే ఉండమన్నారు వాళ్లు వేరుగావెళ్లి పదిహేనురోజులయింది అక్కయ్యలిద్దరిలో ఎవరూ ఈ మధ్య రాలేదు

నువ్వు అన్నమాటే ఈ మధ్య అమ్మ తరుచుగా అంటోంది ఎందుకో నా దృష్టి అటు పోవటంలేదు ఎటూ తేల్చుకోలేకుండా ఉన్నాను నీ ఆరోగ్యం ఎలా ఉంది ? మీ వారికి నా నమస్కారాలని చెప్పు థీసిస్ రాయడం అవుతోందా ? నీ సమాధానంకోసం ఎదురు చూస్తూ

నీ శశి

(ఇంకావుంది)

వెలుగు వాకిలి

కంట్లో నలుసు పడినా
కాల్లో ముల్లు గుచ్చుకున్నా
కలంలో సిరా నిండుకున్నా
కలలో కష్టాలొచ్చినా
నీయంత నిర్భాగ్యులు లేరనుకుని
నిరాశా గీతాలు రాసెయ్యకు
దేశాన్ని తిట్టి పోసెయ్యకు
పంట పొలాలకు కావలసిన జలాల్ని
ఎడారులలో ఇంకి పోనివ్వకు
యువకవీ, నవోదయ రవీ
ఆశాకిరణాల్ని ప్రసరించు
అభ్యుదయాన్ని ప్రసరించు.


—పైడిపాల


రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు
BRITANNIA
Glaxo
BISCUITS
వెరిగే పాపాయిలకు
రుచివంతమైన తోడు
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే. పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.
బ్రిటానియా
బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్-BBC GLX 6-140 TL

వాసంతికి పెళ్ళి కుదిరిపోయింది. పెళ్ళికొడుకు ఇంజనీరు, ఏదో కంపెనీలో వెయ్యి రూపాయల జీతం, బాదర బందీలు

కట్నంలేని పెళ్ళి

డి. కామేశ్వరి



లేనివాడు కొద్దో గొప్పో తండ్రి ఆస్తి పుచ్చుకొనేవాడేగాని అతని సంపాదనమీద ఆధారపడ్డవాళ్ళు ఎవరూ లేరు పెళ్ళికొడుకు యోగ్యతలన్నీ విన్న అందరూ వాసంతి అదృష్టాన్ని పొగిడినవారే!


చదువుకున్నవాడు, పెద్ద ఉద్యోగస్తుడు, గొప్ప కుటుంబం ఎంత కట్నం అడుగుతారో ఏమిటో, తూగగలమో లేమో అని బెంగ పెట్టుకున్నారు, ఆడపిల్లవాళ్ళు కాని, మొగ పెళ్ళివారింటికి పెళ్ళి అన్ని విషయాలు మాట్లాడి వచ్చిన వెంకట్రామయ్యగారు మొహం కలకలలాడి పోతూండగా ఆనందంగా మగపెళ్ళివారు కట్నం అక్కరలేదన్నారని చెప్పగానే అందరూ తెల్లపోయారు ఒక్క క్షణం ఆ తరువాత సంతోషంతో అందరి మొహాలు వికసించాయి వాసంతి అదృష్టాన్ని ముక్తకంఠంతో ప్రశంసించారు

'నిజంగా అసలు కట్నం వద్దన్నారుటండీ—' యింత పూర్తి నమ్మకం కుదరక కామాక్షమ్మ ఆరాతీసింది 'అసలేం జరిగిందో చెప్పండీ' అంటూ—

'నిజంగానూ అబద్ధంగానూ ఏమిటి — వద్దన్నారని చెప్పాగా — పాపం వియ్యంకుడుగారు ఎంత మంచివారంటే 'అయ్యా— మా పెద్దమ్మాయికి పదిహేను వేలు కట్నం యిచ్చిన మాట నిజమే కాని యిప్పుడు రిటైరయ్యాను, రెండో పిల్లకు అంత ఇచ్చుకోగల స్థితిలో లేను' అనగానే 'నేను మిమ్మల్ని కట్నం అడగలేదు కదండీ' అన్నారు చిరునవ్వుతో— తెల్లపోయాను నేను. 'మాకేం కట్నాలు అక్కరలేదు— ఎటొచ్చి ఆడవాళ్ళు సరదాపడ్తారు కనక లత్తగారు ఆడబిడ్డల లాంఛనాలు మీ శక్తికొద్దీ జరిపించండి చాలు ఏదో మీకున్నదాన్లో ఓ రోజు పెళ్ళి జరిపించండి చాలు' అన్నారే— నిజంగా ఆయన దేముడే అన్పించింది ఆ క్షణంలో— ఈనాడూ యిలాంటివారున్నారంటే ఇదంతా మన అదృష్టం— ముఖ్యంగా వాసంతి అదృష్టం అనుకో' అన్నారు వెంకట్రామయ్యగారు ఆనందంగా తబ్బిబ్బులవుతూ.

వాసంతి పెళ్ళిముహూర్తం మరో నెలకే కుదిరింది ఇంట్లో పెళ్ళి పనులు, బజారు పనులు— పెళ్ళి హడావిడి ఆరంభమయింది.

''కట్నంలేదు— పిల్లకి కాస్త బంగారమన్నా పెట్టకపోతే ఏం అనుకుంటారోనండీ



*స్థానిక పన్నులను అనుసరించి గరిష్ఠ ధర

CMVS-160-234 TL

కట్నంలేని పెళ్ళి

బొత్తిగా మెడలో కాసున్నర గొలుసు రెండు జతల గాజులతో కన్యధార పోస్తే ఏం బాగుంటుందండీ — ఓ మూడు వేలు పెట్టి నెక్లెస్ సెట్ పెడదాం' అంది కామాక్షమ్మ — ఆ మాట సబబే అన్పించింది వెంకట్రామయ్యగార్కి.

'కట్నం ఎలాగా వద్దన్నారు — బట్టలు కాస్త ఖరీదువి పెట్టాలిసుమండీ — అప్పగింతలకి కుటుంబానికంతటికీ పట్టుబట్టలు పెడదాం' — మరో ప్రతిపాదిక — తల ఊడించారు వెంకట్రామయ్యగారు.

'పాపం లాంఛనాలొక్కటే చాలన్నారు — బొత్తిగా ఆడపడుచులకీ అత్తగార్కి నూట పదహార్లిస్తే బాగుంటుందా అమ్మా —' పెద్ద కూతురు చిన్న సందేహం — అవునవును అనుకున్నారందరూ — అత్తగార్కి ఐదు వందలు, ఇద్దరు కూతుళ్ళకి అయిదు వందలు వెయ్యి రూపాయలు లాంఛనాలకి కేటాయించారు.

'వెండి కంచం చెంబయినా యివ్వడం లేదు మనం అల్లుడికి రెండు మూడు మంచి సూట్లు కుట్టిద్దాం నాన్నా' పెద్దకొడుకు సలహా.

'ఉంగరం మాత్రం చేయించాలి సుమండీ, చిన్నమెత్తు బంగారం పెట్టితీరాలి అల్లుడికి'

'కట్నం వద్దన్నారు — బొత్తిగా పానకం బిందెలు ఇత్తడివి యిస్తే బాగుండదేమో — స్టీలువి కొందాం'

'కట్నం ఖర్చు లేదు — అక్కయ్యకంటె మంచి చీరలు కొనుక్కుంటాను నేను' పెళ్లి కూతురు తెగేసి చెప్పింది వెయ్యి రూపాయలు చీరలకి శాంక్షన్ చేశారు అందరూ.

'నాన్నా . వాళ్లింట్లో అందరూ పెద్ద ఉద్యోగస్థులు — ఫారెన్ రిటర్న్‌డ్స్ — పెద్ద కూతురు డాక్టరు — మొగుడు ఫారెన్ రిటర్న్‌డు కొడుకు రెండు వేల రూపాయల జీతగాడు పెద్ద కోడలు సరేసరి పెద్ద కుటుంబంలోంచి వచ్చింది అబ్బో వాళ్ళింట్లో అంతా మోడర్న్‌గా వుంటారు. భోజనాలకి టేబిల్ మీల్స్ అరేంజ్ చేస్తే బాగుంటుంది కింద కుర్చోరువాళ్లు' పెద్ద కొడుకు చెప్పేశాడు

'వాళ్ళుండేది మూడు పూటలు, మనం కక్కుర్తిపడకుండా నాలుగు రకాల స్వీట్సు, హాట్సు చేయించాలి, నలుగురు వంటవాళ్ళని

ఒక నదీతీరంలో ఒక యోగి ఆశ్రమాన్ని ఏర్పరచుకొని భగవత్ప్రాప్తికోసం సాధన చేస్తూ ఉండేవాడు ఆనదికి అవతలి గట్టున కొంత దూరంలో ఒక గ్రామం ఉన్నది ఆ గ్రామంలోని ప్రజలు తరచు ఆయనను దర్శించి ధర్మోపదేశం పొందుతూ ఉండేవారు

ఆ ఊరిలోని ఒక ఆసామికి ఆయనయెడల గొప్ప గౌరవం అందువల్ల ప్రతిదినం ఆ యోగిని దర్శించి, హితోపదేశం పొందుతూ ఉండేవాడు

ఆశ్రమానికీ, గ్రామానికీ నడుమ ఉన్న నది చాలా చిన్నది ఎప్పుడో వర్షాకాలంలో ఏ నాలుగైదు రోజులలో తప్ప రాకపోకలకు ఎట్టి అభ్యంతరమూ ఉండేది కాదు

ఒకనాడు అతడు యోగిదగ్గరకు వచ్చి చీకటి పడేవరకూ ఏవేవో ప్రశ్నలు వేస్తూ, సమాధానాలు తెలుసుకుంటూ ఉన్నాడు ఇంతలో పెద్ద వర్షం ఎడతెగకుండా కురవడం వల్ల ఆరాత్రికి అక్కడనే ఉండిపోవలసివచ్చింది ఉదయం చూసేసరికి ఆ నది రెండు ఒడ్డులూ లీసి పారుతున్నది దానిని దాటడం అతనికి అసాధ్యం అనిపించింది.

అతడు యోగికి స్వామీ! నేను ఈ పూట ఊరు చేరుకోక తప్పదు నదిపూర్తిగా పారుతున్నది నేను దీనిని దాటి ఊరు చేరుకునే ఉపాయం అనుగ్రహించాలి' అని మనవిచేసి ప్రాధేయపడ్డాడు ఆయోగి క్షణం ఆలోచించి ఒక సంచిలోనుంచి ఒక తాయెత్తు తీసి, అతని చేతిలో ఉంచుతూ 'దీనిని గట్టిగా పట్టుకో జారవిడువకు మామూలుగానే ఏటిలోనుంచి వెళ్లు. సులభంగా ఏరు దాటగలవు' అని చెప్పాడు 'సరే' అని ఆ గ్రామస్థుడు నదిలో అడుగుపెట్టగా, అది నీటిమీద తేలినది నేలమీద నడిచినట్లే నీటిమీద నడవడం సాధ్యమయింది. ఇది అతనికి ఆశ్చర్యం కలిగించింది అది తాయెత్తు మహత్తే అని గ్రహించిన అతనికి అందులో ఏమున్నదో చూడాలని బుద్ధి పుట్టింది ఆ తాయెత్తును విప్పి చూడగా లోపల చిన్న కాగితం ముక్కపయి భగవన్నామం కనిపించింది 'ఏమో అనుకున్నాను ఓస్! ఇంతేనా? ఇలా నేనూ తాయెత్తు తయారు చెయ్యగలను ఆయన ఘనత ఏమిటి?' అనుకున్నాడు అతడు. ఆ యోగిపై అసంతృప్తి కలిగింది

ఇకనేముంది? అతడు ఆ నీటిలో మునిగిపోయ్యాడు నమ్మకం ఉన్నంతసేపూ ఆ తాయెత్తు పని చేసింది దానిపై నిరసన భావం ఏర్పడగానే అది నిరుపయోగమయిపోయింది

పాము మంత్రం, తేలు మంత్రం మొదలైనవి కూడా ఇంతే గుట్టుగా ఉండిన వాటిపై నమ్మకం వుంటే అవి పనిచేస్తాయి ఆ మంత్రాక్షరాలు తెలుసుకుని 'ఇంతేనా?' అని అనుకుంటే అవి నిరుపయోగంగానే ఉండిపోతాయి భావనను అనుసరించే పని జరుగుతుంది.

లౌకిక విషయాల్లోనూ ఇంతే ఒక మనిషిని నమ్మి అతడు చెప్పినట్లు జరిపితే మనిషి కృతార్థుడౌతాడు నమ్మిక లేకపోతే నానావస్థలూ పడవలసి వుంటుంది

'ఎవరిని నమ్మేది?' అనేది వేరే విషయం.

మంచివాళ్లని కుదర్చండి'' కామాక్షమ్మ ఆర్డరు జారీ చేసింది

'నలుగురు పెద్దవాళ్లని కూడా మాట్లాడండి నాన్నా వూరికే వాళ్లముందు మనం పెద్దవాళ్లలా పెద్దించులే తేలికయిపోతాం' పెద్దకూతురు

'విడిది అంటూ ఏవో రెండు గదులు యిస్తే బొత్తిగా బాగుండదు కింద పడుకో పెట్టడం ఏం బాగుంటుంది ఏదన్నా గెస్ట్ హౌస్ చూద్దాం నాన్నా లేదంటే హోటల్లో రూమ్సు బుక్ చేద్దాం మూడు పూటలే గదా—' చిన్నకొడుకు

''అన్నట్టు ఏమండోయ్! ప్రయాణం ఖర్చులు ఒకవైపు యివ్వడం మన రివాజు వాళ్లడగలేదుకదా అని ఎగగొడితే మనసులో ఏమనుకుంటారో? అది మాత్రం మరిచిపోకండి''

''ఒరేయ్ బాబూ! తీరావేళకి దొరక్కపోవచ్చు ముందుగానే మంచి కళ్యాణమండపం రిజర్వ్ చేయించుకోవాలి ఆ పని చూడు! బొత్తిగా యింత చిన్న యింట్లో పెళ్లిచేస్తే దర్జాగా వుండదు'' వెంకట్రామయ్యగారు ఆ పని పెద్దకొడుక్కి పురమాయించారు.

కట్నం లేని పెళ్లి

''పెళ్లయిన వెంటనే పిల్లని తీసుకెళ్లిపోతామన్నారు కాపురానికి కట్నం ఎలాగూ లేదుకనక దాని కాపురానికి కావల్సినవి నాలుగూ కొనియియ్యాల్సిందే వెండి కంచం చెంబు వద్దన్నారు కనుక ఆ డబ్బుపెట్టి స్టీలు సామాను కొనేద్దాం అలకపాన్పు లేదు కనక రేడియో అమ్మాయి కిచ్చేసి పంపితే సరి! ఫర్నిచర్‌కి ఓ రెండువేలు ఇచ్చేద్దాం ఏం కొనుక్కుంటారో వాళ్లిష్టం! అప్పుడు పైముండదు ముందే రెండు డన్‌లప్ పరుపులు కొనండి'' కామాక్షమ్మ లిస్టు చదివి ఆర్డరు జారీచేసింది

మొత్తానికి యింట్లో అందరి సలహాలు ఆచరణలోకి వచ్చాయి పెళ్లిరోజు రానే వచ్చింది అట్టహాసంగా, ఆడంబరంగా వాసంతి పెళ్లి ధూమ్‌ధామ్‌గా జరిగిపోయింది వియ్యాలవారందరిని ప్రతి క్షణం కనిపెడ్తూ ఏ లోటు రాకుండా సకల మర్యాదలు జరిపించారు ఆడ పెళ్లివారు నెస్‌కెఫే కాఫీ—పూటకో రెండు రకాల టిఫిను—నాలుగురకాల వంటలు. స్వీట్సు—అడుగడుగునా కూల్‌డ్రింక్స్—టేబిల్‌మీల్స్ పెద్ద గెస్ట్‌హౌస్ అంతా విడిదిగా ఏర్పాటు వేణ్ణీళ్లు చన్నీళ్లు—యిది లేదు అదిలేదు అనకుండా ఆడపెళ్లివారు చేసిన ఏర్పాటులుచూసి చాలా మెచ్చుకున్నారు మొగపెళ్లివారు ఏ అలకలు గొడవలు లేకుండా చాలా బాగా జరిగిపోయింది. ఎంతయినా కల్చర్డ్ ఫేమిలీ అనుకున్నారు ఆడ పెళ్లివారు


ఫెళఫెళా ఉదయం పెళ్లి—సాయంత్రం రిసప్షన్ గ్రాండ్‌గా జరిగాయి తెల్లారి పెళ్లివారంతా వెళ్లిపోయారు ఆ మర్నాటి వుండి పెళ్లికొడుకు వాసంతిని తీసుకు వెళ్లాడు

మిఠాయివుండలు, చలిమిడి చేసి—స్టీలు సామాను పాక్ చేయించి, డన్‌లప్‌లు, బాంబే డైయింగ్ దుప్పట్లు—రెండు పెట్టెలనిండా చీరలు—రేడియో—ప్రెజెంటేషన్లు సామాన్లు రెండు పెట్టెలు—ఫర్నిచర్‌కి రెండువేల రూపాయల చెక్కుతో వాసంతిని కన్నీళ్లతో కాపురానికి సాగనంపారు అందరూ

పెళ్లివారు వెళ్లాక ఆడ పెళ్లివారు కాళ్లు చేతులు చలిమిడి ముద్దయి కదలలేక

ి్గరోజులు పడకలేసి రెస్టు తీసుకున్నారు. వెళ్లవలసిన సామానులు వెళ్లి—చేర్చవలసిన ్చేలు బల్లలు చేర్చి—చెల్లించాల్సిన బిల్లులు ్లించి యిల్లు యధాప్రకారం అయ్యాక ంకట్రామయ్యగారు సావకాశంగా బిల్లులు లెక్కలు ముందేసుకుని కూడికలు తీసివేతలు ఆరంభించారు

ఎన్నిసార్లు కూడినా ఎన్నిసార్లు తీసివేసినా పదిహేనువేలు కట్నం యిచ్చి చేసిన పెద్ద కూతురు పెళ్లి ఖర్చు ఇరవై రెండువేలు. దమ్మిడి కట్నంలేని చిన్నకూతురు పెళ్లికి ఇరవై ఐదు వేలు ఎలా అయిందో తెలియక లెక్కలు ఎక్కడ తప్పో అని వెంకట్రామయ్యగారు పాపం లెక్కలు చేస్తూనే వున్నారు యింకా—!



సామాన్యుని సణుగుడు

సైకిల్ మీద రివ్వున వెళ్తూంటే టక్కున పట్టుకునేవాళ్ళు, ఆరేసి మాసాలకోసారి మునిసిపాలిటీవాళ్ళు, నాలుగు రోడ్ల కూడలి కడ్డంగా నిలబడి! లైసన్స్ బిళ్ల వుందా ? లేదా ? అని తనిఖీచేసి — లేకపోతే ముక్కు పిండి ఫైన్ వసూలు చేసేవారు రోజులు మారాయి. లైసన్స్‌లు రద్దయిపోయాయ్ పోలీసు కానిస్టేబిల్‌ని చూస్తూనే టక్కున గెంతేసేవాళ్లు సైకిల్ మీద జంటగా వెళ్తూన్న కుర్రాళ్లు దొరికారో 'మామూలు' చెల్లించిలేకాని సైకిలును కదలనిచ్చేవాడు కాదు ఎర్రటోపీ పెద్ద మనిషి అదీ ఐపోయింది . సైకిల్ మీద యిద్దరెక్కడానికి ఓపికవున్న వాళ్ళందరికి అడగని లైసన్స్ దొరికింది. .అన్నీ జంటలే యిప్పుడు బాగుంది రాత్రిపూట సందు మొగని చీకటి ముసుగున దాక్కొని పెద్ద పులిలా లంఘించి పట్టుకునేవాళ్లు రిక్షావాళ్లని, సైకిల్ వాలాలని కూడా పోలీసువాళ్లు — దీపం లేకుండా రిక్షాలు, సైకిళ్లు నడవకూడదు కనుక — ఈ కేసులు పట్టుకోడంలో వున్న చురుకుతనం పోలీసు వారికి దొంగల్ని పట్టుకోడంలో వుండేది కాదు కాని ఏలినవారి దయచేత, యిప్పుడు సైకిల్‌కి, సైకిల్‌రిక్షాకీ కూడా లైసన్స్ అక్కరలేదు లైటక్కరలేదు' కాని యింకోటుంది లైసన్స్ కట్టవలసిన అమూల్యమైన పదార్థం అది రేడియో సెట్ . దీనికి లైసెన్సు కట్టడానికి గొప్ప చిరాకుగా వుంటుంది గొప్ప బాధగా వుంటుంది దీనికేమో రైడింగ్ సిబ్బంది .. పోస్టాఫీసులో కలక్షన్ సిబ్బంది ... తతిమ్మా లైసన్సులు ఎత్తేస్తే మునిసిపాలిటీలకి, రాష్ట్రప్రభుత్వానికి కొంత మొత్తం నష్టం వస్తుంది దాన్నెలాగైనా భర్తీ చేసుకుంటాం అన్నారు కూడా వారు

రేడియో సంగతి చూస్తే దొరికిన వాడే తప్ప దొరకనివాడు, యింపోర్టెడ్ ట్రాన్సిస్టర్ సెట్‌ని ఎంజాయ్ చేసేవాడూ తప్పుకు పోతూనే వున్నాడు . పైగా యిప్పుడు వివిధ భారతి వివిధ రాష్ట్రలలో వీనులవిందైన సినిమా పాటలు, ప్రకటనలు టైము చెప్పి మరీ వినిపించేస్తోంది ఇల్లాలికి మాటి మాటికీ గడియారం చూసే బాధ తప్పుతోంది జలుబు టైము, తల నొప్పి టైము, ఆఫీసు టైము, షేవింగ్ టైము, శయనింగ్ టైము గట్రా చెప్పే పంచరంగుల ప్రోగ్రాములున్నాయి యింతకీ మొర ఏమిటీ అంటే, రేడియో కూడా కమర్షియల్ మాగ్జైన్ అయిపోయింది ప్రకటనల వల్ల బోలెడు ఆదాయం గణిస్తోంది కనుక సదరు శాఖవారు ప్రజలమీద రేడియో లైసన్స్‌ని రుద్దడం మానెయ్యాలి అని దీనివల్ల రెండుపిట్టలు ఒకేదెబ్బకి —ఒకటి సిబ్బంది తగ్గుతుంది — అంటే లైసన్స్‌లు వసూలుచేసే పట్టుకునే యిబ్బందిపడే సిబ్బంది అన్నమాట — రెండు దొంగరేడియోలనేవీ వుండవు పోతే మొదట్లో కొన్నప్పుడు కావాలంటే ఓపాటికో ముప్పయ్యో లైసన్స్ పర్మనెంట్‌గా యివ్వటానికి తీసుకోవచ్చును ఏమంటారు ? .

[వీరాజీ]

వారఫలం

మహేష్

20-2-1976 శుక్రవారం మొదలు
26-2-1976 గురువారం వరకు

మేషం — రావలసిన డబ్బు అందుతుంది మీ ఆలోచనలు ఫలిస్తాయి వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి లనసరమయిన వ్యయం చేస్తారు

వృషభం — మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది వారం ఆఖరులో సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి

మిథునం — వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది అనవసరమైన సందేహాలు కలుగుతాయి ప్రయాణాలు వాయిదా పడతాయి ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి మీ ప్రయత్నాలు ఫలిస్తాయి స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం — ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి సాహసిక వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో మీరు అనుకోనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది బంధుమిత్రులను కలుసుకుంటారు

రాలిన ముత్యాలు

........శ్రీ సోమసుందర్........

ప్రతివాడి అహమూ వాడి జీవితం
ముందు
పాదాక్రాంతం కాక తప్పడం లేదు...
ఆత్మవంచనా శిల్పంలో ఆరితేరిన
మొనగాళ్లు
ఈ సత్యాన్ని ససేమిరా అంగీకరించరు.

సింహం — వ్యాపార విస్తరణ* ప్రయత్నాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో ఆదాయం బాగుంటుంది స్త్రీలకు — సంతోషకరమయిన వార్తలను వింటారు పుణ్యకార్యాలు చేస్తారు

కన్య — మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి వారం ఆఖరులో మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు

తుల — ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి రావలసిన డబ్బు అందుతుంది ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు

వృశ్చికం :— వ్యాపారంలో ప్రయాస కలుగు

తుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది, వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వృత్తిలో ఎవరిని విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— ప్రయోజనం గల [illegible] ఏర్పడతాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు - ఆరోగ్య

బాగుంటుంది వ్యతిరేకమైనవార్తలను వింటారు


కుంభం — అనుకూలమైన సమాచారం అందుతుంది ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు అధికారుల వలన జరగవలసినవ్యవహారాలు బాగుంటాయి సాహసిక వ్యవహారాలు లాభి

వారఫలం

స్తాయి స్త్రీలకు – నూతన విషయాలను తెల్సుకొంటారు దైవకార్యాలు నెరవేరతాయి

మీనం — వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది వారం మధ్యలో అనుకూలమైన వార్తలను వింటారు సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాప్త్యాలు బాగుంటాయి స్త్రీలకు – ఆరోగ్యం బాగుండదు బంధుమిత్రులను కలుసుకొంటారు

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna



కృష్ణ సమర్పించు
పద్మాలయా ఆర్ట్ పిక్చర్స్
పాడిపంటలు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: జి. ఆదిశేషగిరిరావు B.Sc.
కథ-దర్శకత్వం: పి. చంద్రశేఖరరెడ్డి B.A.
స్క్రీన్‌ప్లే: జి. హనుమంతరావు
సంగీతం: కె.వి. మహదేవన్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: యు. సూర్యనారాయణబాబు
ఆంధ్ర: తారకరామ ఫిలింస్ సీడెడ్: నవభారత్ ఫిలింస్ నైజాం: శ్రీ తారకరామా ఫిలింస్ మైసూరు: